అమృతాంజనము
నొప్పి
వాపులకు
దివ్యౌషధము
అమృతాంజనీ లిమిటెడ్, మద్రాసు-4, బొంబాయి 1 కలకత్తా-7.

Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 33

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K.NAGESWARA RAO

320653

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

మంగళవారం 5-5-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయా పైసా

హిందూమతధర్మసంస్థలడబ్బుదుర్వినియోగంపై కేంద్రందర్యాప్తు

త్వరలో సంఘాన్ని నియమిస్తున్నట్లు సాధుసమాజ్ సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మే 3: హిందూమత, ధర్మసంస్థల నిధుల దుర్వినియోగం గురించి దర్యాప్తు జరిపేందుకు కొద్దిరోజుల్లోనే ఒక సంఘాన్ని నియమించుతారని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇవ్వాళ ప్రకటించారు. ఈ నిధులు సద్వినియోగం అయేటట్లు చేయటానికి ఒక శాసనంచేసే ఉద్దేశం కూడా కలదని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి భారత సాధుసమాజం తృతీయ వార్షికమహాసభలో ఉపన్యసిస్తూ, హిందూమత సంస్థలు, మఠాలు మొదలైనవాటి తాలూకు సొమ్మును వాటి నిర్వాహకులు గుర్వినియోగం చేసిన సందర్భాలు చాలా గోచరించాయనీ, ఈ ప్రధానం ఏ ఒక వ్యక్తి స్వార్థానికో కాక యావత్తు సమాజం శ్రేయస్సుకు వినియోగపడటం అవసరమనీ, కనుక అందుకు తగిన నిబంధనలతో ఒక శాసనం వుండటం అగత్యమనీ ఆయన అన్నారు.

"మఠాధిపత్యం వంశపారంపర్యా సంక్రమించే పద్ధతి కొన్నిచోట్లవుంది. తండ్రి మఠాధిపతి అయినంత మాత్రాన అతని కొడుకుకు ఆ అధిపత్యం సంక్రమించరాదు. అందుకు అతడు అర్హత కూడా కల్గివుండాలి. ఈ అధిపతిని ఎంచుకోవటం యోగ్యతనుబట్టి జరగాలిగాని, వారసత్వాన్ని బట్టికాదు.

దేశంలో ఏకమత్యం పెంపొందించేందుకు సాధులు సహాయపడాలి. మతసామరస్యాన్ని బోధించాలి. ప్రజలు పరస్పర సహకారంతో మెలగాలని ఉద్బోధించాలి. సాధులు ఈ పనికి పూనుకొంటే అమోఘమయిన ఫలితాలు కలుగుతాయి.

సాధులు నిర్దుష్టమైన నడవడి కలిగి వుండాలి. వారు సచ్చరిత్రులు కానప్పుడు ఇతరులకు బోధచేసే హక్కు వారికి వుండదు. తాము ఆచరించని దానిని ఇతరులకు బోధించితే దానికి విలువ వుండదు.

సాధు సమాజం తనపనికి ప్రభుత్వం నుంచి ధనసహాయం ఆశించరాదు. వారుచేసేపనికి డబ్బు అవసరమన్నమాట నిజమే. కాని దానికోసం ప్రభుత్వాన్ని అడుగకుండా వుండటం మంచిది. అసలు వారి మఠాలకూ, పీఠాలకూ బోలెడంత డబ్బు వుంటుంది. దానినే ఎందుకు ఎందుకు విని యోగించరాదు? అని శ్రీ నెహ్రూ అన్నారు.

సమాజానికి, వచ్చే యేడాదికి, అధ్యక్షుడుగా వేదాంతి రామచాదాదాస్ ఎన్నికైనారు.

దేశపునర్నిర్మాణ ప్రణాళికలలో చెనుకబడిన కులాల శ్రేయస్సుకు ప్రాధాన్యమివ్వాలని సాధులు ఆకులాల పురోభివృద్ధికి కృషిచేయాలనీ మహాసభలో తీర్మానించారు.



వీహారులో గంగానదిపై రైలు - రోడ్డుబండెనకు మొన్న 1 వ తేదీన ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు.

భారత్‌లో ప్రజాస్వామ్యం విఫలమైతే ఆసియాఫ్రికాల స్వేచ్ఛ నశిస్తుంది

వాషింగ్టన్ అనధికార సమావేశంలో శ్రీ చాగ్లా హెచ్చరిక

అమెరికా సహాయంకంటే సహకారం ఎక్కువ అవసరమని వివరణ

వాషింగ్టన్, మే 4: భారతదేశం ప్రజాస్వామ్యం భవిష్యత్తును తేల్చివేసే సమరభూమి అనీ, ఆదేశంలో ప్రజాస్వామ్యం విఫలమయితే ఆసియా, ఆఫ్రికాలలో అంతటా స్వేచ్ఛ నశించిపోతుందనీ భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా అన్నారు.

అంతర్జాతీయ ఆర్థిక అభివృద్ధి సంఘం ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో శ్రీ చాగ్లా ఉపన్యసించారు. ఈ సమావేశం ఇవ్వాళ రెండూ జరుగుతుంది. అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్, భారత ప్రజా సోషలిస్టు పార్టీ ప్రముఖుడు శ్రీ అశోక్ మెహతా ప్రభృతి ప్రముఖులున్నూ, ఈ ఉభయదేశాల ప్రభుత్వ ప్రతినిధులున్నూ, అమెరికా వ్యాపార సంస్థల ప్రతినిధులు 300 పై చిలుకుమందిన్నీ ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

భారతదేశ ఆర్థిక అభివృద్ధికి అవ్యవధానాలు ఏయే విధంగా తోడ్పడవచ్చునో శ్రీ చాగ్లా వివరించారు.

భారతదేశానికి వందలకొలదీ బాంబర్లు దాకెట్లు ఇచ్చిన దానికంటే, అత్యంతసన్నిహితమైన సైనిక ఒప్పందాలు చేసుకొనే దానికంటే, మూడేళ్లలో సన్నిహిత సహకారం నెరపటం ద్వారా అమెరికా (క్రమ్యూనిజానికివ్యతిరేకంగా) ఎక్కువ పటిష్ఠంగా పోరాడగలగు. భారతదేశానికి అమెరికానుంచి సహాయం కంటే, ఎక్కువగా సహకారం భాగస్వామ్యం అవసరం అని ఆయన అన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిని చర్చిస్తూ, శ్రీ చాగ్లా, స్వేచ్ఛ ప్రమాదంలో వున్నదన్నమాటా. దానిని జాగరూకతతో కాపాడుకోవాలన్న మాట నిజమేనని ఒప్పుకొన్నారు.

అయితే స్వేచ్ఛా ప్రపంచం అంటే కమ్యూనిజానికి ప్రతికూలమైన దేశాలేనని ఎంచటం పెద్దపొరపాటనీ, స్వేచ్ఛా ప్రపంచం అనేదాంట్లో అనుమమైక అభివృద్ధి నిరోధక తత్వం, నియంతృత్వధోరణి, మితవాద వ్యతిరేక శక్తుల ప్రాబల్యం తమకు పొడగట్టిన వనీ, కమ్యూనిస్టు వ్యతిరేకత చూపించినంత మాత్రాన అటువంటి శక్తులకు మద్దతు చేయటం నిజంగా స్వేచ్ఛను కోరే శక్తులను అణిచివేయటమే అవుతుందనీ ఆయన అన్నారు.

కమ్యూనిస్టు వ్యతిరేక 'సమ్మేళనా'లలో చేరని దేశాలను తటస్థదేశాలని అనటం చాలా తప్పనీ, భారతదేశాన్ని కూడా తటస్థరాజ్యమనటం తరచు వినిపిస్తూ వుంటుందనీ, ఆ దేశపు విధానాలనూ, సిద్ధాంతాలనూ పూర్తిగా అపార్థం చేసుకోవటం వల్లనే ఇట్లా అనటం జరుగుతోందని ఆయన అన్నారు.

భారతదేశం ప్రచ్ఛన్న యుద్ధంలో చేరకపోవటానికి కారణం అది శాంతికి దోహదం కాదని అభిప్రాయపడుటమే నని, ప్రచ్ఛన్న యుద్ధానికి ఎన్ని దేశాలు దూరంగా నిలిస్తే శాంతికి బలమిన వాతావరణం అంత ఎక్కువ అవుతుందని భారతదేశ అభిప్రాయమనీ ఆయన స్పష్టం చేశారు.

ప్రచ్ఛన్నయుద్ధంలో పాల్గొనని నిరాకరించినంమాత్రాన భారతదేశం పవిత్రమైనదిగా భావించే ఉద్యమాలకు దూరముగానిలబడలేదనీ, స్వేచ్ఛాప్రజాస్వామ్యాల రక్షణ విషయంలో ఆ దేశం పూర్తిగా పాల్గొంటున్నదనీ కూడా శ్రీ చాగ్లా వివరించేశారు.

అమెరికన్ మిత్రులు, తమ దేశపు ఆర్థికసహాయ కార్యక్రమాలను పరస్పర భద్రతా కార్యక్రమంలో భాగంగా ఎంతరాదనీ, పేదదేశంమీద జరిగే పవిత్ర యుద్ధంగానే పరిగణించాలనీ శ్రీ చాగ్లా విజ్ఞప్తి చేశారు.

ప్రతిగ్రామంలోనూ 'సర్వలక్ష్మీమండలి'

మొరార్జీ సూచన

జయరాంబాటి, (బంకూరా) మే 3: ప్రతిగ్రామంలోనూ 'సర్వలక్ష్మీమండలి' ఏర్పాటు కావాలనీ, పురోభివృద్ధి, సౌభాగ్యం శీఘ్రగతిన సాధించటానికి ఇదే మార్గమని దేశ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

'సర్వలక్ష్మీమండలి' అంటే ఆయన ఉద్దేశం సర్వజన శ్రేయస్సుకోసం పనిచేసే సహకారసంఘం. గ్రామస్థులు ఇష్టపూర్తిగా ఇటువంటి సహకార సంఘాలను ఏర్పర్చుకోవాలని ఆయన అన్నారు. మనదేశ జనాభాలో అత్యధికభాగం గ్రామాలలోనే వున్నారనీ, కనుక సహకారసంఘాల స్థాపన సందర్భంలో వారిమీదగల బాధ్యత చాలా పెద్దదనీ కూడా శ్రీ దేశాయ్ అన్నారు.

గంజాంజిల్లా కాంగ్రెసు రద్దు

ఇద్దరు శాసన సభ్యులకు తాఖీదు

కటక్, మే 4: ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజకృష్ణ బోస్ ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు సభ్యత్వమునుండి శాసన సభా సభ్యులు శ్రీ హరిహర్ దాసు, శ్రీ యతిరాజ ప్రహరాజ్ లను తాత్కాలికంగా తొలగించారు. గంజాంజిల్లా కాంగ్రెసు సంఘమునుకూడా తాత్కాలికంగా రద్దు చేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ గంగాధర పత్తా ఒక ప్రకటనచేస్తూ 'శ్రీ బోసుపై ఇద్దరి సంభ్యులకు 2 వారాలలోగ వారిపై ఎందుకు క్రమశిక్షణ తీసుకోరాదో సంజాయిషీ ఇవ్వవలసిందిగా నోటీసు జారీచేసివున్నారు" అని తెలియజేశారు.

హైదరాబాదు విశ్వకారాబాదులలో మలేరియా నిరోధక పథకాలను, నిజామాబాదు, అదిలాబాదు, వరంగల్ లో మలేరియా నిరోధక యూనిట్లను ఏప్రిల్ 1 నుండి మరొక సంవత్సరం కొనసాగింపును మంజూరు చేశారు.

సహకారసేద్యాన్ని ప్రయోగపద్ధతిలో సాగించడం జరగదు

ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

'సంశయాలకు చోటివ్వకుండా త్వరగా అమలుజరుపుకోవాలని సలహా'

న్యూఢిల్లీ, మే 3: సహకారసేద్యాన్ని ప్రయోగాత్మకంగా గాని లేక సందేహాస్పదంగాగానీ కొనసాగించటం ఎంతమాత్రం జరగదని శ్రీ నెహ్రూ ఖండితంగా చెప్పారు. ఈ అభిప్రాయాన్ని యావచ్ఛక్తితో ధాటిగా ముందుకు తీసుకొని పోవాలని ప్రధాని కోరారు.

'సహకారసేద్యానికి నిర్దిష్టముశాస్త్రీయము సుగమమఅయినదృష్టిపథం అవసరము. ఈ విధానాన్ని ప్రవేశపెట్టటానికి వెనుకా ముందూ గుంజాటనపనికి రాదు" అని పార్లమెంటు కేంద్ర మంటపంలో ఏర్పాటైన సహకార గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ విశదంచేశారు.

'నీవు వెనుకా ముందూ గుంజాటనతో చెంపలు వేసుకొంటూ, దీనికి పూనుకుంటున్నట్లయితే అసలు పూనుకోకుండా ఉండటమే మంచిది. నిండు మనస్సుతో పనిచేయలేనివారికీ, దుర్బలులకు యీ ప్రపంచంలో స్థానంలేగు. ఇది సరి అయిందో కాదోనని ఎప్పుడూ ఆలోచిస్తూ ఉండేదానికంటె, యావచ్ఛక్తితో ధాటుగాపోయి తప్పు చేయటమే మంచిది.

భూసంస్కరణలకు జనాభా సమస్యలను సమగ్రమైన దృక్పథం అవసరం. కాంగ్రెస్ ఆమోదించిన నాగపూర్ తీర్మానం భూసంస్కరణలపై చేసిన తీర్మానంగాని సహకార సేద్యంపై చెప్పిందికాదు. పర్వలో ముఖ్యమైన ఉత్పత్తిని సాధించటానికి, ప్రజా సముదాయపు తోడ్పాటేవిధంగా గ్రామాల్లో ఒక ఉన్నతశ్రేణి సాంఘిక వ్యవస్థను రూపొందించటమే దీని అభిప్రాయము.

'తాను ఒక్కడే పనిచేయటం ప్రాచీనపద్ధతి. మీరంతా చేతులుకలిపి సహకరించికొన్నప్పుడే వచ్చే ఫలితాయం యిబ్బడిసంఖ్యబడి అవుతుంది.

సహకార సేద్యాన్ని రైతు ఆమోదించెది లేనిదీ, దానిని అతనికి అప్పగించేపద్ధతిమీద సహకార సేద్యం యొక్క ఫలితాలమీద ఆధారపడి ఉంటుంది. రైతుకు యిదే చరమ పరీక్ష అవుతుంది. ఫలితాలుగనుక బాగా ఉన్నట్లయితే అతడు దానిని తప్పకుండా అమోదిస్తాడు' అని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు.

తరువాతి సహకార పద్ధతి వ్యవసాయం, ఆ నిర్మాణానికి తగి ఉన్నదన్నారు. దేశంలో బోలెడంతభూమి వృథాగా పోతున్నదనీ, మనము చాలా గుబారా మనుష్యులమనీ, వీరు తెలియజేశారు.

'గైళ్లలో పోతున్న స్థలము రైలు మార్గానికి అటూ యిటూ ఎంతో భూమి నిరుపయోగంగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఇతర దేశాల్లో యిట్లాంటిది జరుగదు. యాంత్రిక క్షేత్రాలనుగురించి ఆలోచించటంలేదు, అని వివరించారు.

భారతదేశంలోని గైళ్లు మంచి ప్రయోజనాత్మకంగా వినియోగించుకోగల చిన్నచిన్న యంత్రాలు కొన్ని ఉన్నాయనీ, వాటినే మనకు ఉపయోగించుకోవాలన్నట్లయితే, వాటిని నిర్వహించటానికి ఒక వ్యవస్థాత్మకమైన నిర్మాణం అవసరమని ప్రధాని సూచించారు."

సహకార పద్ధతి వ్యవసాయం, ఆ నిర్మాణానికి తగి ఉన్నదన్నారు. దేశంలో బోలెడంతభూమి వృథాగా పోతున్నదనీ, మనము చాలా గుబారా మనుష్యులమనీ, వీరు తెలియజేశారు.

'గైళ్లలో పోతున్న స్థలము రైలు మార్గానికి అటూ యిటూ ఎంతో భూమి నిరుపయోగంగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఇతర దేశాల్లో యిట్లాంటిది జరుగదు.

ఇంకా చెల్లాల్లో గట్లు వేయటంలో బోలెడంత వృథా అవుతున్నది. సహకార సేద్యంవల్ల భూమి యిట్లా నిరుపయోగంగా వృథాకావటం జరుగదు" అని శ్రీ నెహ్రూ వివరించారు.

సహకారసేద్యానికి ప్రత్యామ్నాయం భూస్వామికవిధానమేననీ దానిని మనము త్రోసిపుచ్చటంవల్ల, యికి మిగిలిందల్లా సహకారమేననీ ప్రధాని అన్నారు.

హిందీరాని కేంద్రమంత్రులు

ట్యూటరును పెట్టుకొని హిందీ నేర్చుకున్న కథ

బొంబాయి, మే 2: కేంద్ర మంత్రులుహిందీప్రాంతేతరులుట్యూటర్లను పెట్టుకొని హిందీని త్వరితగతిని నేర్చుకుంటున్నారని కేంద్రవాణ్యి పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నెల్లడించారు

ఆయన ఇంకా ఈలా అన్నారు: రెండు రోజుల క్రిందట పార్లమెంటులో హిందీ ప్రాంతేతరులైన మంత్రులు ప్రశ్నలకు హిందీలో సమాధానం ఇవ్వమంచూచినేను చాలా ఆశ్చర్యపోయాను. ఆ తర్వాత ఇది ఎట్లాజరిగిందని విచారించగా, తాము ప్రైవేటు మాష్టర్లను పెట్టుకొని హిందీని నేర్చుకుంటున్నట్లు వారు తెలియజేశారు. ఈ మంత్రుల ఈ ఉరవడిని, ప్రజలు అనుసరించడం బాగుంటుంది.

అవినీతి నిర్మూలన, విద్యావ్యాప్తి, గ్రామోద్ధరణ

సాధువులత్రివిధ కర్తవ్యం: రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 4: విద్యావ్యాప్తి, అవినీతి నిర్మూలనము, గ్రామోద్ధరణ—ఈ మూడూ కర్తవ్యంగా పెట్టుకోవాలని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ సాధులను కోరారు.

రాష్ట్రపతి నేటి వుదయం భారత సాధుసమాజ మందిరానికి శంకుస్థాపన చేశారు. న్యూఢిల్లీలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులకు ప్రత్యేకించిన ప్రాంతంలో ఈ మందిరం వెలయబోతున్నది. దీని నిర్మాణానికి రెండులక్షల రూపాయలు ఖర్చు అంచనా వేశారు. ఈ సొమ్మును విరాళాలద్వారా పోగుచేస్తున్నారు. ఇప్పటికప్పుడే పాతిక వేల రూపాయలు వసూలు అయాయి.

సాధులకు జనసామాన్యంతో ప్రత్యేక సంబంధం వుంటుందనీ, ప్రజలకు వారిపైనల అపార భక్తిప్రపత్తులు వుంటాయనీ కనుక వారుప్రజలకు నైతిక నేతృత్వం వహించటానికి మంచి పిలుపున్నదనీ కనుక వారు మనస్ఫూర్తిగా పూనుకుని పనిచేస్తే సమాజంలో అక్రమాలూ, అన్యాయాలూ, అవినీతికి తావులేకుండా పోగలదని తను నమ్మకమనీకూడా యీ సందర్భంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి అన్నారు.

అసిఫ్‌నగర్ ఉప ఎన్నిక

పండిట్ నరేంద్రజీ విజ్ఞప్తి

హైదరాబాదు, మే 2: నిన్న సాయంత్రము లాల్ కెఱిడీ వద్ద అసిఫ్‌నగరి నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భమున జరిగిన కాంగ్రెసు ఎన్నికప్రచార సభలో పండిట్ నరేంద్రజీ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కైస్వాల్‌ను ఒలపరచి ఎన్నికోరాలని విజ్ఞప్తి చేశారు.

"ప్రజా స్వామ్యసరళి ప్రభుత్వంలో స్వతంత్రులకు స్థానం లేదు. ప్రస్తుతం ప్రజల క్షేమం దృష్టిలోగలిగింది కాంగ్రెస్ ఒక్కటే. అందువలన శ్రీ కైస్వాల్‌ను బలపరచి గెలిపించటం అవసరం" అని పండిట్ నరేంద్రజీ అన్నారు.

శ్రీయుతులు ఖుర్షీద్ హుసేన్, ముఖ్యాల్ అహమ్మద్ జమై, శ్రీ కైస్వాల్ ఒలపర్తుకు విజ్ఞప్తి చేస్తూ మాట్లాడారు.

క్రమశిక్షణ వ్యవహారాల న్యాయస్థానం

హైదరాబాదు, ఏప్రిల్ 26: హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ క్రమశిక్షణవ్యవహారాల న్యాయస్థానం 1959 ఏప్రిల్ 1 వ తేదీ మొదలు జూన్ 30 వ తేదీదాకు 8 గం. నుంచి సా. 1-30 గంటల వరకు పని చేయగలదు.

పేతపస్త్రాలకు రంగులు రసాయనాల దిగుమతి

లైసెన్సు లివ్వడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, మే 3: నేతకు అనువుగా చేసిన నూలు, చేనేతవస్త్రాలు, చేతి అద్దకంబట్టలు ఎగుమతి చేసేవారికి కొలతారంగులూ, రసాయనాలూ, జిగురులూ దిగుమతి చేసుకొనేందుకు లైసెన్సులు ఇవ్వటానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ లైసెన్సులను ఈ సంవత్సరం మొదటి మూడు నెలల (జనవరి-మార్చి) కాలంనుంచీ ఇస్తారు.

నూలు ఎగుమతి చేసేవారు, తాము ఎగుమతి చేసినదానుకు ఎఫ్. ఒ. బి. విలువలో 2% వంతూ ఈ రంగులు వగైరాలను దిగుమతి చేసుకోవచ్చు. అయితే ఎగుమతి చేసేనూలు చేతితో నడికింది కారాదు.

చేనేత వస్త్రాన్ని ఎగుమతి చేసేవారు, (సహకార సంఘాలుకాని, ఇతరులుకానీ,) తాము ఎగుమతిచేసే దానిలో ప్రతి 100 కజాలకూ రూ. 10/- ల చొప్పునగానీ, ప్రతి 25 పౌనులకూ రూ. 7.50 ల చొప్పునగానీ అయ్యేమొత్తానికి తగట్టుగా రంగులూ, రసాయనాలూ, దిగుమతి అనుమతించబడిన నంబర్లనూలూ దిగుమతి చేసుకోవచ్చు.

చేతిఅద్దకం వస్త్రాన్ని ఎగుమతిచేసేవారుకూడా, చేనేత వస్త్రాన్ని ఎగుమతి చేసేవారికి చెందే రీతిప్రకారమే, తమకు కావలసిన రంగులూ, రసాయనాలూ, జిగురులూ, ఈ వస్త్రాన్ని పాక్ చేయటానికి కావలసిన ప్రత్యేక రకం కాగితాన్ని దిగుమతి చేసుకోవచ్చు.

లైసెన్సును మూడు మాసాల కాలంలో ఒకేసారి ఇస్తారు. క్రితం మూడుమాసాలలో ఎగుమతిచేసిన సరుకు మొత్తం ఆధారంగా ఈ మూడు మాసాలకాలంలో దిగుమతికి లైసెన్సు ఇస్తారు. ఈ లైసెన్సులు ఇచ్చేది బొంబాయిలోని దిగుమతులు, ఎగుమతుల జాయింటు ఫీఫ్ కంట్రోలరు.

ప్రతిరాష్ట్రానికీ పాల సరఫరా మండలి

బొంబాయి, మే 3: పాలసరఫరాను సమర్థంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతిరాష్ట్రంలో ఒక మండలిని ఏర్పాటు చేయాలని భారత వ్యవసాయ మంత్రిమండలిలో, పశుపోషక విభాగం 13 వార్షిక సమావేశంలో సిఫారసు చేసింది.

ఆర్ పాలకౌన్సిల్లో ఏప్రిల్ 27 వ ఈ సమావేశాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రి డా. పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరైనారు.

దేశంలో పశుసంపద్వృద్ధికి సంబంధించిన ముఖ్యవిషయాలకు సంబంధించి అనులు జరిగినవి ఈ సమావేశంలో సమీక్షించారు వీటిని సమర్థంగా అమలు జరపడానికి కొన్నిసూచనలు చేశారు.

సడిరోడ్డుపై భార్యహత్య: అనంతరం ఆత్మహత్య

లక్కవరంలో విషాద సంఘటన

రాజోలు, మే 3: లక్కవరం గ్రామంలో మామిడిపెట్టి బ్రహ్మానందం క్రిందటిసెల 28 వ తేదీన భార్య జానాయణమ్మను నడిరోడ్డు మీద బాకుతో పొడిచిచంపి, తానుకూడా ఆకత్తితో పొడుచుకొని, అక్కడికి మైలుదూరంలో వున్న ఉప్పుకాలవలోపడి ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు కనిపెట్టారు. ఈ విషాద సంఘటనకు గృహసంబంధమైన తగాదాలే కారణం అని అంటున్నారు. సాయంకాలం పొలం నుంచి తిరిగివస్తున్న భార్యనుదారలో పొడిచి చంపాడట. అమలాపురం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. రామన్న, రాజులు సర్కిల్ ఇన్‌స్పెక్టరు మేకా మహాన్, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. పరమేశు సేరం దర్యాప్తుచేస్తున్నారు.

(స్వ. వి.)

EMPLOYMENT FOR S.S.L.C BOYS & GIRLS
FAILED S.S.L.C'S ARE ALSO ELIGIBLE

పరీక్షలలో 8 నెలలు శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మద్రాసు, హైదరాబాదు, బెజవాడ, తిరుచ్చి, మధురయందు మంచి ప్రభుత్వ ఉద్యోగములు పొందవచ్చును. ప్రభుత్వియులో సమస్థానాలు, ఉపాధ్యాయులు వగైరాలుగాను పని చేసేందుకంటే, ఇది మధ్యతరగతిబాల, బాలికలకు చక్కని అవకాశము. మద్రాసు, బెజవాడ, మధురయందు శిక్షణ యివ్వబడును. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారం కలవి రు. 1/- ఖరీదు. మనియార్డరు పంపి లేదా స్వయంగా వెళ్లించి పొందవచ్చును. మీపేరు స్పష్టముగా ఎం. ఓ. పూపనుమీద వ్రాయండి. మీకు ప్రాస్పెక్టస్ ఇంగ్లీషులో కావలెనో లేక తెలుగులో కావలెనో తెలుపవలెను. పంటపేర్లు వ్రాయండి. Principal, Madras College of Engineering, 97, Swami Naicken Street, Chintadripet, Madras-2

గంటల పంచాంగం

వికారినామ సం॥ చైత్ర బ॥ త్రయోదశి
1959 సం॥ మే 5 మంగళవారం
మం॥ త్రయోదశి 2-40 కేవలి రా 2-33
వర్జ్యం 13-7 రా 14-54 కు.
బు॥ చతుర్దశి మే 6 బుధవారం
బు॥ చతుర్దశి 28-8 అశ్విని రా 5-35
వర్జ్యం రా 1-5 ల 2-53 కు.

ఆంధ్రపత్రిక

ఒకరియని మొనిరింటిం
పరవరి యప్రియమా తన మనంబున కగు దా
నా ంబక నవి పియకునికి
పరాయణము పరమంబరు వభమంబు కెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ చైత్ర బ॥ త్రయోదశి
మంగళవారం

ఆర్యవైశ్య సభ

దేశంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడమే తమ విధానమని భారత ప్రభుత్వం అనేకసార్లు స్పష్టపరిచింది; ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చదలుచుకోలేదు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం స్థాపించే పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం వుంటుందో, వ్యక్తిగత పరిశ్రమలకు కూడా అంతే ప్రాధాన్యం వుంటుంది. దేశానికి కావలసింది నాణ్యమైన సరుకు పుష్కలంగా ఉత్పత్తి కావడమే; కొత్త పరిశ్రమల స్థాపనకు అవసరమైన పెట్టుబడితో ఎవరు ముందుకువచ్చినా ప్రభుత్వం ప్రోత్సహిస్తూనే వున్నది; అయినప్పటికీ దేశ అవసరాలకు సరిపడినంతగా పెట్టుబడి ఏర్పడడం లేదు. మొన్న సికిందరాబాదులో జరిగిన అఖిలాంధ్ర ఆర్యవైశ్య మహాసభ తృతీయవార్షికసమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ దండు పెంటయ్య శ్రేష్ఠి వాణిజ్య పారిశ్రామికరంగాలలో తామెదుర్కొంటున్న ఇబ్బందులను సంగ్రహంగానే అయినప్పటికీ, స్పష్టంగా వివరించగలిగారు. "రాష్ట్రంలో లఘుపరిశ్రమల స్థాపనను ప్రోత్సహించ దలచినట్లు ప్రభుత్వం చెబుతుందే గాని, వాటి అవసరాలు తీర్చడానికి కావలసిన సహాయమివ్వడంలేదు. ముడిసరుకు సమృద్ధిగా లభ్యంకావడం లేదు; సరుకు పంపిణీ సక్రమంగా లేకపోతే కొద్దిగా పరిశ్రమలు ఏర్పడకపోవడమేగాక, వున్నవాటిని మూసివేయవలసి వస్తుంది" అని వీరుచేసిన హెచ్చరిక వాస్తవ స్థితిని వ్యక్తపరుస్తున్నది. వర్తక వాణిజ్యాలోనూ, పరిశ్రమల నిర్వహణలోనూ అనుభవజ్ఞులైన వణిక్ ప్రముఖులు తగిన అవకాశాలు లభ్యమయ్యే పక్షంలో దేశాభివృద్ధికి ఎంతైనా సహాయపడగలరన్న మాట నిజం. పరిశ్రమలను ప్రభుత్వంకంటే తక్కువ వ్యయంతో, ఎక్కువ నైపుణ్యంతో నడిపి ఎక్కువ ఉత్పత్తి సాధించగలరన్నమాట కూడా నిజమే. ప్రభుత్వం తాను స్థాపించే పరిశ్రమలకు, జరిపే వ్యాపారానికి ఏ పరిస్థితులు ఏర్పాటు చేసుకుంటున్నదో, వ్యక్తిగత పారిశ్రామిక రంగానికి కూడా అవే అవకాశాలను సృష్టించదలసిన బాధ్యత తనపై వున్నదని గ్రహించాలి. అప్పుడే సృష్టి పరిశ్రమలుకూడా సంతృప్తికరంగా అభివృద్ధి కావడానికి అవకాశం వుంటుంది.

ప్రభుత్వ కార్యకలాపాలు క్రమక్రమంగా అనుదినం వ్యాపార రంగానికికూడా విస్తరిస్తున్న రోజులివి. సోషలిస్టు సమాజ లక్ష్యసాధనకై కృషి చేస్తున్న ప్రభుత్వానికి ఇదిబహు విధంగా తప్పనిసరి కావచ్చు. అయినప్పటికీ ప్రైవేట్ వ్యాపార వాణిజ్యాలను పూర్తిగా అరికట్టడం అసాధ్యమైనవిషయం. ధాన్య వ్యాపార విషయంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధానాన్ని బట్టి ప్రైవేట్ వ్యాపారస్థుల సహాయ సహకారాలపై చాలావరకు ఆధారపడకతప్పదని ఋజువవుతున్నది; ఈ సహాయ సహకారాలను అందజేయడంలో వాణిజ్యవర్గాలు సమాజ శ్రేయస్సును కాంక్షించి కాలానుగుణమైన నూతన దృక్పథంతో వ్యవహరించవలసి వుంటుంది. ఒక విధమైన జూదపు పద్ధతి వ్యాపారంవల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి దేశానికి ఏ విధంగా అరిష్టం సంభవిస్తున్నదీ కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హెచ్చరించారు. ఈవిధమైన ఆరోపణలకు ఏమాత్రం అవకాశంలేని ధోరణిలో వ్యాపారం సాగవలసి వుంటుంది.

కొత్తగూడెం గని కార్మికులకు గ్రాట్యుటీ

పథకం ప్రారంభం

కొత్తగూడెం, మే 8: కొత్తగూడెం గనులలో పనివారి గ్రాట్యుయిటి పథకం జనవరినుంచీ అమలులోకి వచ్చింది. అయితే దీనికి అధికారికంగా ప్రారంభోత్సవం మేదినోత్సవంలో గత శుక్రవారం నాడు గనుల జనరల్ మేనేజరు జరిపారు. ప్రారంభోత్సవం చిహ్నంగా ముప్పైనుంచి యాభై సంవత్సరాలు పనిచేసిన ఎనిమిదిమంది ఉద్యోగులకు జనరల్ మేనేజరు గ్రాట్యుయిటీ చెల్లించారు. గ్రాట్యుయిటీ పథకంవల్ల 28 వేలకంటే ఎక్కువమంది ఉద్యోగులు ప్రయోజనపడతారు. దేశంలోకల్లా సింగరేణి గనులలోనే మొదటిసారిగా గ్రాట్యుయిటీ పథకం అమలు జరుగుతోందని జనరల్ మేనేజరు అన్నారు.

టిబెట్‌పై బాండుంగ్ రాజ్యాల మధ్యవర్తిత్వం

చైనాకు నేపాలీకాంగ్రెస్ సూచన

ఖట్మాండూ, మే 3: టిబెట్ సమస్యను పరిష్కరించటంలో బాండుంగ్ రాజ్యాల మధ్యవర్తిత్వానికి, చైనా ఆమోదించాలని నేపాలీ కాంగ్రెస్ కార్యవర్గం సూచించింది.

నేపాల్ దిగువ సభకు యిటీవల జరిగిన ఎన్నికలలో నేపాలీ కాంగ్రెస్‌కు నిర్దుష్టమైన సంఖ్యాబలం సిద్ధించింది.

టిబెట్‌పై ఒకరోజల్లా చర్చలు జరిపిన మీదట ఒక సుదీర్ఘమైన ప్రకటనను జారీచేస్తూ, నేపాలీ కాంగ్రెసు కార్యవర్గం, ముఖ్యంగా మూడు అంశాలను పేర్కొన్నది.

1. 1951 ఒప్పందపరిధిలో చైనా మంజూరుచేసిన అధికారాన్ని టిబెట్ చలాయించుకోగలిగేటట్లు, పరిస్థితులను నడిపించాలి.

2. వాస్తవంగా టిబెట్ అధికారాన్ని అనుభవిస్తున్నదీ లేనిదీ ఏదైనా ఒక వివాదం వచ్చినప్పుడు, ఆ అంశాన్ని నిర్ణయించే హక్కు టిబెట్‌వారికి ఉండాలి.

3. ఇది సాధ్యం కాకపోతే, టిబెట్ అంతరంగిక అధికారాన్ని గురించిన అభిప్రాయభేదాలను తొలగించటంలో కొన్ని బాండుంగ్ దేశాల మధ్యవర్తిత్వానికి చైనా అంగీకరించాలి.

టిబెట్ విషయమై ఎవరూ ఎలాంటి ఆందోళనను వ్యక్తంచేయరాదన్న చైనా వాదాని ఈ కార్యవర్గం సవాలుచేసింది.

టిబెట్ వ్యవహారం, చైనా స్వంత సమస్యఅనీ, కొబట్టి, యితర ఆసియా దేశాల నైతిక పరిశీలనకు యిందులో ప్రసక్తిలేదనీ వాదించటం సామ్రాజ్య వ్యతిరేక వాణిని బలహీనపరచటమే అనిగూడా నేపాలీ కాంగ్రెసు కార్యవర్గం స్పష్టంచేసింది.

"లాగడ అనేక సమయాల్లో టిబెట్ స్వతంత్రదేశంగా వుంటూ వచ్చింది. ఇతర సమయాల్లో చైనాకింద వుంది. అయితే ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం ఆసియా పునర్జన్మ ఎత్తింది. అలాంటి యీయుగంలో టిబెట్ సమస్యను ఒక్కచారిత్రక దృక్పథంతో పరిష్కరించడంవల్ల సమగ్రత సిద్ధించదు.

ఈపరిస్థితి మూలంగా, ఆసియా సంబంధాలను పునర్నిర్ణయించటంతప్పనిసరి అవుతున్నది. అలాంటి సంబంధాలను సెలకొల్పవలసిన బాధ్యత నేడు ఆసియా అగ్రరాజ్యాలమీద ఉంది.

అట్లా చేయటానికి బదులు 19 వ శతాబ్దపు సామ్రాజ్యవాదుల పద్ధతిలో వ్యవహరిస్తే, జక్కజాతీయ స్వాతంత్ర్యం మాత్రమే గాకుండా, ప్రపంచ శాంతి సంక్షేమాలు, సామ్యవాదం యొక్క మహత్తర ఆదర్శాలు వాటి నైతిక ప్రతిపత్తి మంట కలిసిపోతవి.

ప్రాచీనమార్గాల్లో చైనా, టిబెట్‌పై ఆధిపత్యాన్ని నిలబెట్టుకోజూడటం దౌర్జన్యం అనిపించుకుంటుంది. ఆ పద్ధతులను సామ్రాజ్యవాదులు లోగడ ఉపయోగించేవారు.

ఆసియా చైతన్యవిభాగాన్ని చైనా దృష్టిలో ఉంచుకొని యీ కార్యవర్గం కోరుతున్నది' అని యీ ప్రకటనలో ఉంది.

'విషయాలను నెహ్రూ తలక్రిందు చేస్తున్నారు'

హాంకాంగ్, మే 3: ఉన్న విషయాలను ప్రధాని శ్రీ నెహ్రూ తలక్రిందులు చేస్తున్నారని తెలుపుతూ పత్రికలకు అనేక లేఖలు వస్తున్నట్లు నవచైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

'మాతృదేశానికి ద్రోహకరంగా, ప్రజలను నెండాడి, టిబెట్‌ను వీడకోణంగా ఉంచటానికి కారణమైన కొద్దిమంది పైతరగతి విద్రోహులను అణచివేయటం ఘోరమని శ్రీ నెహ్రూ అనటం వాస్తవాన్ని తలక్రిందులు చేయటమేనని యీ సంస్థ పేర్కొన్నది.

మరో 125 మంది టిబెట్ శరణార్థుల ప్రవేశం

లేహ్‌పూర్, మే 3: మరో 125 మంది టిబెట్ శరణార్థులు థొలుంగ్ ప్రాంతానికి నేడు చేరుకొన్నారు. తివాంగ్‌కు ఈశాన్యంగా ఒక కొత్త మార్గంగుండా వీరు నడిచివచ్చారు.

టిబెట్ శరణార్థులకోసం మిస్సమారి వద్ద నిర్మిస్తున్న శిబిరాలను డక్రాంగ్ ఉప కమీషనర్ శ్రీ జి. సి. పూకన్ నేడు చూచారు.

శిబిరానికి చాలా యిళ్ళను పూర్తి చేయవలసిందిగా అస్సాం ఉత్తర ప్రాంత సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ యస్. సి. పాల్, కంట్రాక్టర్లను కోరారు.

భారతదేశం అస్త్ర విసర్జన చేయాలి

వినోబాభావే సూచన

చాండీగర్, మే 2: నిరాయుధీకరణ అహింసామార్గం, ఈ రెండే నేటి ప్రపంచ ఉద్రిక్తతలను సడలించి శాంతిభద్రతలను నెలకొల్పగలరని ఆచార్య వినోబాభావే మలోయా గ్రామంలో నేడు ఒక విలేఖరుల గోష్ఠిలో అన్నారు. భారతదేశం గనుక నిరాయుధీకరణ జరిపితే, ప్రపంచానికి సంధిమార్గాన్ని గలిగి, అంతా అస్త్రవిసర్జనచేస్తే బాగుండునన్న ఆలోచనక్రమంగా అందరికీ కలుగవచ్చన్నారు. మనం నిరాయుధులైనంతనే పాకిస్తాన్ దురాక్రమణకు దిగుతుందని భావించనక్కర్లేదని చెప్పారు. ప్రపంచంలో ప్రముఖ రాజకీయవేత్తలు, సైనిక నాయకులు కూడా బలప్రయోగంద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని నమ్మటం లేదని, అయినప్పటికీ కూడా వారు ఇంతవరకు అహింసామార్గంలోఅవలంబించలేదంటేఅందుకుకారణం వారికి ధైర్యం లేకపోవటమేనని అన్నారు. చిన్న రాజ్యాలు, జాతులు, మనగలగాలంటే అహింసాయుత వాతావరణం నెలకొనాలని చెప్పారు. టిబెట్‌గురించి అడగగా, టిబెట్ ఆధ్యాత్మికంగా పైమెట్లులో ఉన్నందున అహింసాయుతంగా ఆ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతో వున్నదన్నారు. 75 వేల మందితో తాను శాంతిసేన నిర్మించబోతున్నామని, ఇదిఫలిస్తే ప్రపంచంలో మరికొన్ని ప్రాంతాలకు ఇది విస్తరించగలదని తెలిపారు.

ఎగుమతి దిగుమతి వర్తకంలో తేడా తగ్గింపుకు ప్రభుత్వ కృషి

వాణిజ్య మంత్రి వివరణ: నికార్సైన సరుకు ఎగుమతి చేయాలని వర్తకులకు సలహా

బొంబాయి, మే 8: ఎగుమతులవల్ల మనకు వచ్చేసొమ్ముకూ, దిగుమతుల మూలంగా మనం ఇచ్చేసొమ్ముకూ వుంటున్న వ్యత్యాసాన్ని సాధ్యమయినంతవరకూ తగ్గించేవిధంగా వ్యాపార ఒడంబడికలను కుదుర్చుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నవని దేశ వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

అఖిలభారత ఎగుమతిదారుల సమాజం, ఆఫ్రికా తదితర అన్యదేశ ఎగుమతిదారుల మండలి, ఏకమై అఖిలభారత ఎగుమతిదారుల మండలిని ఏర్పరుచుకొన్నారు. శ్రీ శాస్త్రి ఇవ్వాళే ఈ మండలికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలోనే మాట్లాడుతూ శ్రీ శాస్త్రి ఎగుమతులు ఎక్కువ చేయటానికి ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహమిస్తూ, ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ ఫలితం తృప్తికరంగా వుండటంలేదని కూడా అన్నారు. అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీలకూ, పశ్చిమ ఐరోపా దేశాలకూ మనదేశంనుంచి ఎగుమతులు బాగాపడిపోయాయనీ, ఐరోపా ఆర్థిక సహకార వ్యవస్థకు చెందిన దేశాలకు మనదేశంనుంచి ఎగుమతులు ఏమాత్రం ఎక్కువకాకపోవటం దురదృష్టమనీ, మరీ పశ్చిమ జర్మనీలో చాలా చిక్కుగా వున్నదనీ, ముందు ముందు పరిస్థితి మారుతుందని ఆశిస్తున్నామనీ ఆయన అన్నారు.

మన రాబడికీ, పోబడికీ తేడా 1957 లో 418 కోట్లు వుండిందనీ, అది 1958 లో 299 కోట్లు అనీ, దీనిని ఇంకా బాగా తగ్గించటానికి సర్వ ప్రయత్నాలూ అవసరమనీ శ్రీ శాస్త్రి అన్నారు.

మనం ఎగుమతిచేసే సరుకులు మంచి నికార్సయినవిగా వుండేటట్లు ఈ మండలి ప్రత్యేక శ్రద్ధవహించాలని కోరుకూడా, జపాన్ ఈ విషయంలో చాలా జాగ్రత్తవహించి, విశేష ప్రయోజనం పొందిందని మంత్రి అన్నారు. ఒకరెక్కిం చేయుందు సరుకులను తనిఖీ చేయటం అవసరమనీ, ఉత్తరప్రదేశ్ చేనేత పారిశ్రామికులు ఈ పద్ధతిని అవలంబించినందువల్ల ఎగుమతులు ఎక్కువ చేసుకోగలిగారని ఆయన అన్నారు. ఎగుమతి వ్యాపారం చాటుమాటులేకుండా, 'ముక్కుకు సూటిఅయిన పద్ధతులో జరిగేటట్లు ఈ మండలి చూడాలనీ, ప్రభుత్వం ఏర్పరచిన ఎగుమతి భీమా పద్ధతిని పూర్తిగా వినియోగించుకోవాలనికూడా మంత్రి సూచించారు.

అయుర్వేదం అభివృద్ధికి మార్గాలు

విజయవాడలో సదస్సు జరపాలని నిర్ణయం

విజయవాడ, మే 2: ఆయుర్వేద వైద్యం అభివృద్ధికి వినియోగపడే మార్గాలను పరిశీలించి తగు నిర్ణయాలు చేసేందుకు త్వరలో చర్చాసమావేశం జరపాలని ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యవర్గం నిర్ణయించింది. శ్రీ దీవి రంగాచార్యులు అధ్యక్షత వహించారు. సదస్సు విజయవాడలో జరపాలని నిర్ణయించారు. సదస్సును ప్రారంభించడానికి రావలసినదిగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్‌ను ఆహ్వానించాలని నిర్ణయించారు.

1956-57 నుండి విశాఖపట్నం సిటీ మిడిల్ స్కూల్‌కు పరిగణన లేదనీ ఆదరిమిలా వారు ఇచ్చిన ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు చెల్లవనీ విద్యాశాఖ డైరెక్టరు ప్రకటించారు.

పెరామియోపతికి ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటుచేయాలి

ఆంధ్ర ప్రదేశ్ మహాసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు, మే 8: కొన్ని ఇతర రాష్ట్రాలలోవలెనే ఆంధ్ర ప్రదేశ్‌లో హోమియోపతికి ప్రత్యేకంగా ఒక స్వతంత్రమైన బోర్డును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ హోమియోపతి సంఘ మహాసభవారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మధ్యప్రదేశ్, కేరళ, బొంబాయి, పశ్చిమబెంగాలు ఉత్తరప్రదేశ్, బీహారులలో హోమియోపతికి ప్రత్యేకంగా బోర్డులు వున్నాయి.

హోమియోపతి వైద్యము కట్టుబాటుకు ప్రత్యేకంగా ఒక శాసనం చేయాలని కూడా మహాసభ వారు కోరారు.

ఆంధ్రప్రదేశ్ హోమియోపతి సంఘం 1946 లో ఏర్పడి అఖిలభారత సంఘానికి అనుబంధించి వుంది.

సంఘ యాజమాన్యము ఒక డిస్పెంసరీ ఏర్పాటుకు సహాయంచేస్తామన్నందుకు మహాసభవారు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి గుంతకల్లు, రాజమండ్రిలలో డిస్పెంసరీల ఏర్పాటుకు యిల్లాంటి సౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వాన్ని అర్థించారు.

చక్కగా పనిచేసే చౌకమంగు అయినందున హోమియోపతి అంటే గ్రామప్రజలలో అభిమానంఎక్కువగా వుందనీ అందువలన సామాన్య ప్రజలకు ఉపయోగించే నిమిత్తం ప్రాంతీయ భాషలలో సూచనలతో హోమియోమందులపెట్టెలను పోస్టుమాస్టరు లేదా ఉపాధ్యాయుడు లేదా సాంఘిక సేవకునివద్ద వుంచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

కేంద్రప్రభుత్వం ద్వితీయప్రణాళికలో కేంద్ర కేటాయించినధనంతో కేరళ, బొంబాయి రాష్ట్రాలలోవలెనే హోమియోపతి ఆస్పత్రిని, బోధనాసంస్థను ఏర్పాటుచేయాలని మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

డాక్టరు యస్. యం. జయసూర్యాను సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

హైదరాబాదుకు త్వరలో గ్లైడింగ్ శిక్షణ కేంద్రం

కేంద్ర ఉపమంత్రి వెల్లడి

హైదరాబాదు, మే 3: త్వరలోనే హైదరాబాదులో గ్లయిడింగ్ శిక్షణా కేంద్రం ఏర్పడనున్నది.

పౌర విమానయాన ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ పత్రికా ప్రతినిధులతో ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరిపినట్లు తెలియజేశారు.

ఒక సంవత్సరంలోగ ఏర్పడనున్న ఈ కేంద్రమునకు కేంద్ర సహకారము సంపూర్ణంగా వుండగలదని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కేంద్రమును ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో ఏర్పాటుచేస్తారనీ, విమానగాడి, హాంగర్ల నిర్మాణమునకు స్థలనిర్ణయం యుద్ధప్రాతిపదికమీద అయిందనీ ఆయన అన్నారు.

బీగంపేటలోని ఫ్లయింగ్ క్లబ్‌ను కూడా ఈ నూతన విమానాశ్రయమునకు మార్చవచ్చని కూడా ఉపమంత్రి సూచించారు. శ్రీ మొహియుద్దీన్ నిన్న ఇక్కడికి వచ్చారు.

కార్మికులు బాధ్యతలు గుర్తించి మెలగాలి

రాష్ట్ర ఆర్థికమంత్రి హితవు

హైదరాబాదు, మే 2: భారతీయ కార్మిక కాంగ్రెసుకు అనుబంధించిన రోడ్డురవాణాసంస్థ సిబ్బంది, పనివారల సంఘంలో మాట్లాడుతూ కార్మికులపాత్రను సరిగ్గా అర్థంచేసుకోవటం అవసరమని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

మూసీ దాబాదులోని సంఘ కార్యాలయంలో గత గురువారంనాడు మాట్లాడుతూ ఆర్థికమంత్రి యింకా యిల్లా అన్నారు: "ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి అనేకశక్తులు ఎదురైనా రోడ్డు రవాణాను జాతీయం చేయాలని కృతనిశ్చయంతో వున్నారు. కార్మికులు తమ బాధ్యతలను గుర్తించాలి. జాతీయ కార్మిక కాంగ్రెసు నిర్మాణాత్మక లక్ష్యాలలో పైకిరావాలి, హింసాచర్యలను మాత్రం ప్రభుత్వం సహించదు. న్యాయమైన కోర్కెలను సానుభూతితో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారు."

భారతజాతీయ కార్మికకాంగ్రెసు హైదరాబాదు విభాగం కార్యదర్శి శ్రీ ఎం.ఎ. రషీద్ సభకు అధ్యక్షతవహించి మంత్రికి స్వాగతం చెప్పారు. కార్మికులకు ప్రోత్సాహమిస్తున్నందుకుమంత్రికి కృతజ్ఞత తెలిపే సంఘ కార్యకలాపాలను వివరించేశారు.

శ్రీయుతులు పూర్ణచంద్రరావు, ఈశ్వరయ్య, కె. ఎస్. కె. చార్యులు తాము ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియన్‌తో సంబంధం వదులుకొని గాంధీ సిద్ధాంతాలమీద సంపూర్ణ విశ్వాసంతో ఈ సంఘంలో చేరినట్లు చెప్పారు. శ్రీ యం. పి. జాన్, తదితరులు ఈ ముగ్గురిని అభినందించారు.

సరుకు విడుదలకై చేనేత సంఘాలకు రు 10 లక్షల అప్పు

ప్రగడ కోటయ్య అభ్యర్థన: ఆర్థికశాఖకు తెలుపుతానని పరిశ్రమల మంత్రి హామీ

హైదరాబాదు, మే 4: చేనేత సహకార సంఘాలలోని నిల్వ సరుకు విడుదలై చేనేతవారికి పని చూపించేందుకు వీలుగా వారికి ఆర్థిక సహాయం చేయాలనే సూత్రమును లఘుపరిశ్రమల మంత్రి శ్రీ అవగాని భగవంతరావు అంగీకరించారు.

వడ్డీ లేకుండా పదిలక్షల రూపాయలు ఆంధ్రా చేనేత సహకారసంఘానికి అప్పు ఇప్పించాలనే అభ్యర్థనను ఆర్థికశాఖ పరిశీలనకు పంపుతానని కూడా మంత్రి శ్రీ ప్రగడ కోటయ్యకు హామీ ఇచ్చారు.

ఈ అప్పు ఇప్పిస్తే ప్రాథమికచేనేత సహకార సంస్థలలో నిల్వ వున్న సరుకును ఖరీదుచేసి చేనేతవారికి పని కల్పించటానికి వీలు అవుతుందనీ, చేనేత వ్యాపారంలో అకాలంగా మాంద్యం ఏర్పడి సరుకు నిల్వలు ఎక్కువైనాయనీ శ్రీ కోటయ్య మంత్రికి విన్నవించారు.

ద్వితీయ ప్రణాళికలో నిర్ణయించిన పరిమితికి మించి జువ్వి మిల్లులను వుత్పత్తి చేయనిచ్చి నందువలననూ, గత ఒక్క సంవత్సరంలో మిల్లు వస్త్రాలకు ఎక్స్‌సైజు డ్యూటీని మూడుసార్లుతగ్గించినందువలనూ చేనేత వ్యాపారంలో యీ మాంద్యం ఏర్పడిందని శ్రీ కోటయ్య భావిస్తున్నారు.

శాశ్వత పరిష్కార మార్గముగా చీరెలు, ధోవతుల చేతిను చేనేతరంగానికి కేటాయించాలని వాదించారు.

రాష్ట్రంలో హిందీ చదివే విద్యార్థులు

నిరుటికంటే పెరిగారని వివరణ

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 28:— "ఆంధ్రప్రదేశ్‌లో హిందీ విద్యార్థుల సంఖ్య గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 3000 అధికమైందనీ, హిందీ నిమిత్తం ప్రత్యేకోద్యోగి నొకరిని నియమించి, హిందీ ప్రేమి మండలులకు గ్రాంట్ల రూపంలో ఉచిత తరగతులకు సహాయాన్ని అందజేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందీ వ్యాప్తికొరకు ప్రశంసనీయమైన కృషి సాగిస్తున్నది" అని హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మ, నిన్న ప్రాంతీయ సమ్మేళనంలో నివేదిక సమర్పిస్తూ అన్నారు.

హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతంలో సభ 1946 నుండీ సాగిస్తున్న కృషిని నివేదికలో వివరించారు.

హిందీ కార్యకర్తలను తయారు చేయడంకోసం పంచ విద్యాలయాలకు కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నదన్నారు. తెలంగాణా ప్రాంతంలో ఉచిత హిందీ తరగతులు నడపవలసిన అవసరం చాలా ఉన్నదనీ, కార్యకర్తలకు ప్రత్యేకించి కొన్ని విద్యాలయాలను కూడా యిక్కడ నడపాలనీ, యీ విషయంలో ఒక ప్రణాళికను సిద్ధపరచి ప్రభుత్వానికి పంపడం జరిగిందనీ నివేదికలో వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన సహాయం జరపగలదన్న విశ్వాసం వెల్లడించారు." (స్వ. బి.)

తిలక్ స్మారక చిహ్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: లోకమాన్య బాలగంగాధర్ తిలక్ స్మారక చిహ్నం నమూనా, నిర్మాణ వ్యయాలకు సంబంధించిన విషయాలు ప్రభుత్వపరిశీలనలో వున్నాయి. ఆయన జన్మస్థలమైన రత్నగిరిలో అది నెలకొల్పబడుతుంది. కేంద్ర రక్షణశాఖ మంత్రిత్వశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ యివాళ రాజ్యసభలో శ్రీ రామ్ సహాయ్ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో తెలియచేశారు.

రత్నగిరిలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జన్మించిన గృహాన్ని ప్రభుత్వం తీసుకుని జాతీయ స్మారక చిహ్నంగా భద్రపర్చాలని లోగడ భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఆ గృహం ప్రస్తుత యజమానులకు తగిన పరిహారాన్ని చెల్లించి ప్రభుత్వం ఆ గృహాన్ని తీసుకుంది.

వినోద కార్యక్రమాలు వ్యాయామ విద్యలు

అభివృద్ధికి కేంద్ర సలహా మండలి సిఫార్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: వ్యాయామ విద్య, క్రీడలకుసంబంధించిన వీయేముఖ్య విషయాలను గురించి ప్రచురణలో వెలువరించాలో వాటి జాబితాను వాఙ్మయ సంఘం తయారు చేయాలనీ, ఈ వాఙ్మయాన్ని తయారు చేయడానికి ఆ సంఘం రచయితలను ఎన్నుకోవాలనీ, కేంద్ర వినోద వ్యాయామ విద్యా సలహామండలి క్రిందటి సోమవారం నాడు యిక్కడ సమావేశమై తీర్మానించింది. కేంద్రవిద్యాశాఖ సంయుక్త కార్యదర్శి, సలహామండలి అధ్యక్షుడు అయిన శ్రీ పి. ఎస్. కిర్పాల సమావేశానికి అధ్యక్షత వహించారు.

తృతీయ ప్రణాళికలో చేర్చడానికి ఒక సమగ్రమైన వినోద వ్యాయామ విద్యా కార్యక్రమాన్ని తయారు చేయడం అవసరమని శ్రీ కిర్పాల్ సమావేశాన్ని ఉపక్రమిస్తూ చెప్పారు. ఈ రంగంలో స్వచ్ఛంద కృషికి ఎంతో అవకాశం ఉంది గనుక ధనాభావం కార్యక్రమాలకు అడ్డురానవసరంలేదని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలకు ఒక క్రీడా స్థలం ఉండాలనీ, యీ లక్ష్యాన్ని వీలైనంత త్వరలో సాధించడానికి కృషి చేయాలనీ చెప్పారు.

శిక్షణ కళాశాలలు

బొంబాయి, మైసూరు ప్రాంతంలో వ్యాయామ విద్యా శిక్షణ కళాశాలలకు గ్రాంట్లు వీలైనంత త్వరలో ఆందేటట్లు చూడాలనీ, ప్రభుత్వేతర సంస్థలకు ఖర్చులో కనీసం నూటికి 75వంతుల మేరకైనా గ్రాంట్లు ముట్టజెప్పాలనీ మండలి సూచించింది. ఉత్తర, తూర్పు ప్రాంతాలలో వ్యాయామ విద్యాశిక్షణ సంస్థల అవసరాలను గురించి నివేదిక తయారు చేయడానికి మండలి ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించింది. ఈ వ్యాయామ విద్యా శిక్షణ సంస్థల డిప్లొమాలు సర్టిఫికేట్లు ప్రభుత్వ పరిగణనకు అర్హమైనవా కావా అనే విషయమై కూడా యీ కమిటీ నివేదిస్తుంది. ఈ సంఘం వచ్చే ఆగస్టులో పని ప్రారంభించగలదని తెలుస్తున్నది.

అఖిలభారత చర్చాగోష్ఠి

జేబావాలీ వ్యాయామ విద్యాసంస్థల ప్రాంపకులు నిపుణులతో అఖిలభారత చర్చాగోష్ఠి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మండలి ఆమోదించింది. జేబావాలీ వ్యాయామ విద్యాసంస్థల సమన్వయం, జేబావాలీ వ్యాయామ ప్రచారానికి తీసుకోదగు చర్యలను గురించి ఈ గోష్ఠిలో చర్చ జరుగుతుంది. 1959 జూన్ మాసాంతంలో యీ గోష్ఠి జరుగుతుంది.

వ్యాయామ విద్య సర్టిఫికేటు తరగతిలో కనీసం మెట్రిక్యులేషను పాసు అయిన విద్యార్థులనే చేర్చుకోవాలని మండలి అభిప్రాయపడింది.

ఆరు లేక ఎనిమిది వారాల స్వల్ప వ్యవధిలో ప్రాథమిక విషయాలలో సమర్థమైన శిక్షణ ఇవ్వడానికి వీలుగా లోవవాలా లోని కైవల్యధామ శ్రీమాన్ మాధవ యోగమందిర సమితిలో సిలబస్‌ను తగ్గించాలని మండలి సూచించింది.

వ్యాయామ విద్యార్థిని

అధ్యక్షుని సూచన పైనా వ్యాయామ విద్యాయోగాసన సంస్థల డైరెక్టరీ కొరకు దానిని తయారు చేయించడానికి మండలి నిశ్చయించింది.

వినోద కార్యకలాపాలను అభివృద్ధి పరచడానికి ఒక కార్యక్రమాన్ని తయారుచేయడం అవసరమని మండలి అభిప్రాయపడింది. టోకియోలో జరుగనున్న ఆసియా వినోద కార్యక్రమాల మహాసభకు ఒక ప్రతినిధిని పంపాలని మండలి భారత ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

దుర్గాపూర్‌వద్ద ప్రమాదం

ఆరుగురి మృతి: అయిదుగురికి గాయాలు

న్యూఢిల్లీ, మే 4: క్రిందటివారం, దుర్గాపూర్ ఉక్కుకర్మాగార స్థలం వద్ద సంభవించిన ప్రమాదంలో ఆరుగురు మరణించారు. బాగా గాయాలు తగిలిన మరో అయిదుగురు దుర్గాపూర్ బర్న్స్ అస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఒకరి పరిస్థితి మెరుగ్గా ఉండటంవల్ల అస్పత్రినుంచి పంపివేశారు. మిగ

తుంపూడి భగవంతం గుప్తమృతి

ప్రముఖ సంఘసంస్కర్త

మద్రాసు, మే 4: శ్రీ తుంపూడి భగవంతం గుప్తగారు శనివారంనాడు బందరులో చనిపోయారని తెలుపుటకు చింతిస్తున్నాం. వీరి వయస్సు సుమారు 85 ఏళ్ళు.

వీరిది పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురం. మొదట్లో న్యాయవాదిగ పని చేసి, 1899 మొదలు నెల్లూరు, అనంతపురంలలో చిన్నచిన్న ఉద్యోగాలు చేశారు. 1915 మొదలు నెల్లూరు, కోయంబత్తూరు కృష్ణాజిల్లాల్లో డిప్యూటీ కలెక్టరుగ వుండి అ తరువాత తిరునెల్వేలి అనంతపురం జిల్లాలలో కలెక్టరు పనిచేశారు. 1923-27 వరకు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్లో మెంబరుగ వున్నారు. శ్రీ గుప్త గొప్ప సంఘ సంస్కర్త. వీరికి సహకార సంఘములు, పంచాయతీల స్థాపన, తోటల పెంపకం, హరి జనులకు సహాయం వంటి పనులలో ఎక్కువ శ్రద్ధ వుండేది. మూడు అర్యవైశ్య సభలలోను, రెండు వివాహవ్యవస్థలోను పాల్గొన్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు వున్నారు. ఆంధ్రా బ్యాంకు జాయింట్ జనరల్ మేనేజరు శ్రీ టి. ఆర్. భగవత్ వీరి కుమారులే.

శ్రీభగవంతంగారి మరణమునకు డా॥ కె. వి. స్వామి సంతాపం తెలుపుతూ ఒక ప్రకటన చేశారు.

కరీంనగరం హిందీ ప్రేమీ మండలి

హైదరాబాద్, ఏప్రిల్ 30: కరీంనగరం హిందీ ప్రేమీ మండలి యూజ మాన్యమున ఏప్రిల్ 20 తేదీ సెంట్రల్ ప్రైవేటు పాఠశాలవద్ద జరిగిన సభలో అనేక మంది మాట్లాడారు. సభకు డా॥ వి. పార్థసారథి అధ్యక్షుడుగా 11 మంది సభ్యులతో కార్యవర్గమును ఎన్నుకున్నారు.

విజయవాడలో మే నెలాఖరున జరిగే హిందీ మహాసభకు శ్రీ శోభనాధ శాస్త్రిని, శ్రీనివాంజనాచారిని కరీంనగరం ప్రతినిధులుగా ఎన్నుకున్నారు.

సహకార సేద్యం రైతుల బాగుకే; బానిసలుగా చేయాలని కాదు

విమర్శకులకు శ్రీ అల్లూరి జవాబు

కొవ్వూరు, ఏప్రిల్ 29: ఇనాం దారులనుంచి ఎకరం గాండేకరాల భూమినికూడా పరిహారం ఇవ్వకుండానే స్వాధీనం చేసుకోవాలని వాదించిన వారు, గరిష్ఠప్రమాణం అనేదానిని నిర్ణయించి, ఆ ప్రమాణం కంటే ఎక్కువగావుండే భూమిని స్వాధీనం చేసుకునే పద్ధతిని వ్యతిరేకించి, రైతులను ఎవరో బానిసలుగా తయారుచేయబోతున్నారని ఆరోపించడం ఆశ్చర్యంగా ఉన్నదని కొవ్వూరు తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అన్నారు.

సమావేశానికి పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షత వహించారు. నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలను వివరించేందుకు, ఎస్టేట్లలో అమలు జరిగిన సహకార సేద్యానికి మనదేశంలో అమలులోకి రాబోయే సహకార వ్యవసాయ విధానానికి ప్రధాన విషయాలలోనే చాలా తేడాలు కలవని శ్రీ సత్యనారాయణరాజు వివరించేశారు. వేలాది ఎకరాలభూమి ఉండి వ్యవసాయంచేయేమిటో తెలియని వారినుంచి గరిష్ఠ ప్రమాణానికి మించిన మిగులు భూమిని స్వాధీనం చేసుకొనడమే భూమి సంస్కరణల ఉద్దేశమన్నారు. ఉమ్మడి సహకార విధానానికి సేవా సహకార సంఘాలు పునాది అన్నారు. ఆధునిక పద్ధతులలో ఇప్పటికంటే ఎక్కువ పంటలు పండించడానికి పరస్పర సహకారంతో జరిగే ఉమ్మడి వ్యవసాయ విధానం అమలులోకి రావడం అవసరమన్నారు. ఆర్థికంగా రైతులు బాగుపడడానికి సహకార వ్యవసాయ విధానం ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెసు ప్రభుత్వాలు సాధించిన ఘనవిజయాలను శ్రీ సత్యనారాయణరాజు వివరించారు. ప్రజలదగ్గరకు వెళ్ళి సత్యం చెప్పకపోవడం కాంగ్రెసు కార్యకర్తలలోపం అన్నారు. ప్రజలను ఆత్మీయులుగా భావించి వారికి సన్నిహితులుగా వ్యవహరిస్తే ప్రజల సహకారం లభిస్తుందన్నారు. పోషకస్థిస్థి సమాజ వ్యవస్థకు రూపొందించాలనే లక్ష్యాన్ని సాధించే కృషిలో ప్రజల సహకారం సమకూర్చడానికి యత్నించవలసినదిగా కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు కార్యకర్తలుచేసిన సన్నాహానికి సముచిత రీతిన కృతజ్ఞత చెప్పారు. స్వరాజ్యోద్యమంలో అసువులుబాసిన వారందరికీ జోహారార్పించారు.

శ్రీ సత్యనారాయణరాజును సభికులకు శ్రీ సభాధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు పరిచయంచేశారు. శ్రీయుతులు కేశిరాజు వెంకట నృసింహం అప్పారావు, మానాప్రగడ శ్రీరాములు, బి. లక్ష్మీనారాయణ నరసింహగారలు ప్రసంగించారు. శ్రీయుతులు బిక్కిన సత్యనారాయణ, పేరేసిన వీరన్న, అబ్దుల్ వహాబ్‌చే, కందికొండ భానుమూర్తి, తదితరులు శ్రీయుతులు సత్యనారాయణరాజు, బాపినీడుగారలకు పూలదండలు వేశారు. శ్రీ సత్యనారాయణరాజును వేదోక్తంగా శ్రీ కలగసు బ్బారాయుడు ఆశీర్వదించారు. తాలూకా కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ సత్యనారాయణరాజుకు ఖద్దరు వస్త్రాలు బహూకరించారు. (స్వ. వి.)

సహకార సంఘాలలో లోపాలు

శ్రీ సత్యనారాయణరాజు హామీ

ఏలూరు, ఏప్రిల్ 30: ప్రస్తుత సహకార సంఘాలు లోప భూయిష్టమైనస్థితిలో ఉన్నవనీ, వాటి వ్యవస్థీకరణకు అఖిల భారత కాంగ్రెసు త్వరలో కొన్ని తీర్మానాలు చేస్తుందనీ అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అన్నారు. ఏలూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యాన ఏర్పాటైన ప్రత్యేక సభలో "భూమిసంస్కరణలు" అనే అంశంపై శ్రీ సత్యనారాయణరాజు ప్రసంగించారు. శ్రీ మోతే కృష్ణారావు అధ్యక్షత వహించారు. నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలను వివరిస్తూ సహకార వ్యవసాయం, సమష్టి వ్యవసాయం అనే అంశాలను శ్రీ రంగా, రాజాజీ ప్రభృతులు ఆపాదించి చెసుకొన్నందుకు విచారం ప్రకటించారు. భూమిని రాజ్యపాలకుల్గా కాక ప్రజాపాలకుల్గా చేయడమే లక్ష్యమన్నారు. నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలను విద్యావేత్తలూ, పండితులూ పరిశీలించి నిజానిజాలను ప్రజలకు వివరించి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

రాజమండ్రిలో హిందీ ప్రచారక విద్యాలయం

మద్రాసు, మే 8: దక్షిణ భారత హిందీ ప్రచారసభ యాజమాన్యమున మే 11 వ తేదీనుండి 1960 ఏప్రిల్ 30 వరకు రాజమండ్రిలో హిందీ ప్రచారక శిక్షణ విద్యాలయంనిర్వహిస్తున్నారు. విద్యార్థినులకు ఛాత్రాలయ సౌకర్యాలు వుంటాయి. సభ వారి 'విశారద' ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి 'భాషాప్రవీణ' ప్యాసు అయినవారు ఈ శిక్షణకు అర్హులు.

కుక్కల్ని పట్టుకునే దొంగలు

సోల్, మే 2: కుక్కమాంసం కోసం ఎగబడే విసవిగోజులు ప్రారంభించకపోవడంతో కుక్కల యజమానులు మరీ జాగ్రత్తగా ఉంటున్నారు. లేకపోతే ఇక్కడ కుక్కలను ఎత్తుకుపోయి ఏ హోటళ్ళకో అమ్మేస్తూవుంటారు. 19 ఏండ్ల యువకుడు రెండు వారాలలో 40 కుక్కలు దొంగిలించి అమ్మేశాడు. ఇతనిని పోలీసులు అరెస్టుచేశారు.

కుక్కమాంసంతో ఒకవిధమైన "సూప్" తయారుచేసుకు తినడం కొరియాలో ఎక్కువగా అలవాటు. ఒక్క రాజధానినగరంలోనే ఏటా ప్రతి వేసవిలోను ఎటులేదన్నా 50 వేల కుక్కలను చంపివేస్తారు. ఈ "సూప్"కోసం మామూలు పాటకజనంద్వగరనుంచి మంత్రులదాకా అందరూ హోటళ్ళకు పరుగెత్తుతూవుంటారు.

ఖమ్మం తాలూకాలో చెర్వుల మరమ్మతు

భారత సేవక్ సమాజ్ కృషి: మంత్రి హర్ష

ఖమ్మంమెట్టు, మే 2: "ఈ తాలూకాలోని దానవాయి, గూడెం, ముదిమడుగు గ్రామాలలో జిల్లా భారత సేవక సమాజం ఆధ్వర్యంలో పునర్నిర్మాణమవుతున్న రెండు పెద్ద చెరువులను రాష్ట్ర హోం శాఖా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు వెళ్ళి దర్శించారు. జిల్లా సమాజ్ కన్వీనర్ శ్రీ పేరవల్లి వెంకట రమణయ్య, సహాయ కన్వీనర్ శ్రీ పెండ్యాల యజ్ఞనారాయణరావు జిల్లా ఇంజనీరింగ్ అధికారులూ మంత్రివెంట వున్నారు. స్థానికులైన కూలీలు అక్కడ అత్యంత శ్రద్ధాసక్తులతో పని చేస్తూండడం చూసి మంత్రి చాలా సంతోషించారు.

జిల్లా అంతటా తెగిపోయినవీ, శిథిలమైనవీ చెరువుల పునర్నిర్మాణ కార్యక్రమంలో జిల్లా భారత సేవక సమాజం ప్రస్తుతం 17 చెరువుల మరమ్మత్తులు జరిపించే భాగ్యతను స్వీకరించింది. ఈ సంవత్సరం మే నెల ఆఖరు నాటికల్లా ఈ కార్యక్రమం యావత్తూ పూర్తి అవుతుంది

వైశ్యులు తమ జిల్లా విద్యా నిర్లక్ష్యం చేయరాదు

మహిళాసభకు అధ్యక్షత వహిస్తూ కనకవల్లి తాయారమ్మ సలహా

నికింద్రాబాదు, మే 2: "ఏడు వందలమంది సంస్థానాధీశుల సంస్థానాలు లాక్కొని ఒక రాత్రికిందకు తెచ్చాడు సర్దార్ పటేలు. వ్యాపారాలు ఇదివరలోలా స్వతంత్రంగా సాగనివ్వడంలేదు ప్రభుత్వం. లక్షలున్నవారిని ఇదివరకువలె ప్రభుత్వం నిలవనిస్తుందనే ఆశలేదు. ధనవంతులం కదా అని వైశ్యులు తమ బాలబాలికలకు చదువు చెప్పించకుండా నిలపడం శ్రేయస్కరంకాదు." అని నేడు ఇక్కడ తృతీయ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సందర్భంలో ఏర్పాటు చేయబడిన మహిళా సభకు అధ్యక్షత వహించిన శ్రీమతి కొల్లా కనకవల్లి తాయారమ్మ అన్నారు.

శ్రీమతి ఓటుకూరి లక్ష్మీకాంతమ్మ రాలేకపోయినందువల్ల సభను శ్రీమతి కలవకుంట సరస్వతీదేవి ప్రారంభించారు.

శ్రీమతి సరస్వతీదేవి తమ ప్రారంభోపన్యాసంలో వైశ్యవిద్యార్థి వసతి గృహం ఏర్పడి చాలాకాలం గడిచినప్పటికీ వైశ్యవిద్యార్థినులకు వసతి గృహం సౌకర్యాలు ఏర్పడకపోవడం బాగుండలేదనీ, విద్యాభ్యాసం విషయంలో స్త్రీలు ఇంకా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారనీ వాటిని తొలగించవలసిన బాధ్యత పురుషులదని అన్నారు.

శ్రీమతి తాయారమ్మ అధ్యక్షోపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు: "పురుషుల సహకారము లేకుండా సంఘసంస్కరణ సాధ్యం అనుకోవడం పొరపాటు. ఈ సభకు ఇంతమంది స్త్రీలు హాజరయ్యారంటే అది వారి వారి పురుషుల సహకారముతో నేనని మనము గమనించాలి. కాని నూటికి 15 మందికి శాసనసభల్లో సభ్యత్వం ఇస్తామని వాగ్దానం ఎంతకాలంనుంచో చేస్తున్నారు. కాని ఈ నాటికీ 302 మంది సభ్యుల్లో పదిమందికంటె స్త్రీలు లేరు."

"పరిస్థితులు ఇప్పుడు తారుమారైపోయాయి. 1902 నుంచి 1934 వరకు చిన్న చిన్న సమస్యలతో సతమతమైనవి కొలాన్ని వ్యర్థంచేశాం. 1934 తరువాత మహాత్మాగాంధీ మనలిని ఉత్తేజపరచాడు. ఇల్లల్లో మూలకూర్చున్న వాళ్లకికూడా మాట్లాడగల శక్తినిచ్చి ముంగుకు తెచ్చాడు. మహాత్మాగాంధీ మరణించిన తరువాత మన నాయకుడు ఆచరణవాదు లయ్యారు. ఈ విద్యా వసతి గృహాలు అన్నీ వారిశక్తికి తార్కాణాలు."

"మన విద్యార్థులకు చదువులు పెరిగాయి కాని ధనార్జనవదృష్టి పోలేదు. వివాహాల విషయం వచ్చేసరికి కట్నాలు పుచ్చుకోకుండా వుండటంలేదు. కట్నాలు పుచ్చుకునే విద్యార్థులకు వసతి గృహాల ప్రవేశం లేకుండా చేయాలి. ఇక్కడవుండి చదువుకున్న విద్యార్థులు కట్నాలు తీసుకుంటే అందులో కొంతశాతము వసతిగృహాలకు చేరేటట్లు చూడాలి!

"ప్రభుత్వం అనేకరకాల పన్నులు విధిస్తోంది. దాన, ధర్మాలపై కూడా పన్నులు వేస్తే ఎల్లా? మేము ఇరవై సంవత్సరాల క్రిందట సత్యాగ్రహము చేసి కొరాగారాలకు పోయినప్పుడు ఇటువంటి ప్రభుత్వంకొరకు చేయలేదు. చక్కని ప్రభుత్వం, సత్సంప్రదాయాలు నెలకొల్పే ప్రభుత్వం ఏర్పడుతుందని చేశాం."

కాళహస్తి, ఏప్రిల్ 25: కాళహస్తి దర్జీల మజ్దూర్ సంఘానికి యీదినవ కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు- శ్రీ గౌస్ మహమ్మద్, కార్యదర్శి-శ్రీ గంగాధరంపిళ్ళై, వ్యవహర్త-శ్రీ ఎమ్. రమణయ్య.

కావలెను

చిత్రరంజన్ ఎంటర్‌ప్రైజెస్ (రిజిస్టర్డ్) రాజోల్మాల్ల, హైదరాబాద్ వారికి భాయపు చెకింగ్ ఇన్స్పెక్టర్లు రు.100 + 40 + టిఎ పై కావాలి. డిపాజిట్ కలదు. ఫారం, రూల్సుకు రు.3 M.O. పంపాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

ఎం. జి. ఎం. హాస్పిటల్ వరంగల్‌లో 200 బెడ్ వార్డ్స్ నిర్మాణముచేయు నిమిత్తము సీలు వేయబడిన టెండర్లు నూపరింటెండింగ్ ఇంజనీయరు పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్ వరంగల్ వారి కార్యాలయములో 30-5-59 తేదీ మ॥ 3-30 గం॥లవరకు తీసికొనబడును.

టెండరు ఫారములు పై కార్యాలయములో 20-5-59 నుండి 25-5-59 వరకు ఆఫీసు కాలములో పొందవచ్చును. దీనికిగాను చలానాద్వారా రు. 31.62 న. పై. అమ్మకపుపన్నుతోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ ఆర్. అండ్ బి. వరంగల్ వారిపేరట యీక్రింది అకౌంటు హెడ్‌లకు జమ కట్టవలెను. ఈడబ్బు ఏ పరిస్థితులయందైనను వాపసుచేయబడదు.

మేజర్ హెడ్: టి. రెమిటెన్సెస్-క్యాష్ రెమిటెన్సెస్ విదిన్ ఇండియా.

మైనర్ హెడ్: 8 అదర్ రెమిటెన్సెస్ పబ్లిక్ వర్క్స్ రెమిటెన్సెస్ ఐటమ్స్ అడ్జస్టబుల్ బై పి. డబ్ల్యు. డి.

దీనికిగాను ధరావతు ప్రతి టెండరుకు రూ. 17500. ఈ ధరావతును ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు పి.డబ్ల్యు.డి. ఆర్. & బి. వరంగల్ వారిపేరట యీ క్రింది అకౌంటు హెడ్‌లకు జమ కట్టవలెను.

మేజర్ హెడ్: పి. డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ పి. 2 డిపాజిట్స్ నాట్ బేరింగ్ ఇంటరెస్టు.

మైనర్ హెడ్: సివిల్ అండ్ క్రిమినల్ కోర్టు డిపాజిట్ ఎర్నెస్టు మనీ డిపాజిట్స్.

టెండర్లు ఆదేరోజు సా. 4 గం.లకు తెరువబడును. పని పూర్తిచేయు కాలము 12 మాసములు.

ఈక్రింది అధికారి ఒక టెండరును గాని, అన్ని టెండర్లనుగాని కారణము నూచింపకయే నిరాకరించు అధికారము కలిగియున్నారు.

(సం) ఎం. రంగస్వామి
నూపరింటెండింగు ఇంజనీరు,
పి.డబ్ల్యు.డి. వరంగల్ సర్కిల్.





వైశ్యుల ముందంజ

హైదరాబాదు, మే 2: "గోలుసులో ఏభాగం బలహీనమైనా, గొలుసు అంతా తెగిపోతుంది. అదేవిధంగా సంఘంలో ఏ ఒక్కభాగం బలహీనమైనా ఆబలహీనత సంఘమంతటిదీ. మనలో బలహీనులను వృద్ధిలోనికి తీసుకొని రావలసిన బాధ్యతమనది." అని ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్ సభ్యులు శ్రీ పైడా వెంకటనారాయణ తృతీయ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభను ప్రారంభిస్తూ నేటిఉదయం అన్నారు.

వితంతు వివాహాల విషయంలోను, ఇతర సంఘసంస్కరణ కార్యక్రమాలలోను ముందంజ వేసినందుకు వెంకటనారాయణ తొలుదొల్త తెలంగాణా వైశ్యులను అభినందించారు. ఆచరణలో వీరిని ఇతరులు అనుసరించవలసి వుంటుందని అన్నారు.

మొదట్లో బ్రాహ్మణులు ఎక్కువగా వుద్యోగాలలో ప్రవేశించేవారనీ, రాను రాను వైశ్యులు ఇతర కులములు కూడా వ్యవసాయాన్ని వృత్తిగ స్వీకరించవలసివుంటుంది."

పంచదార ధరలు

—నోటీసు—

దక్షిణ ఇండియాలో గత రెండు మాసాలుగా పంచదార చిల్లర ధరలు పెరిగిపోవడం దక్షిణ ఇండియా పంచదార మిల్లుల సంఘంవారు, చాలా ఆదుర్దాతో గమనించుచున్నారు.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరురాష్ట్రాలు కలిగిన దక్షిణ ఇండియాలో పంచదార ఉత్పత్తి గత సాలుకంటే అధికంగానే వుంటూన్నది.

అందుచేత చిల్లర, టోకు వర్తకులు తగిన లాభం పొందుటకు తగిన అవకాశమిస్తూ, పై సంఘంవారు పంచదారను ధారాళముగా ఫ్యాక్టరీవద్ద లభించే ధరలకే విక్రయింప యేర్పాటుచేయుచున్నారు. కావున ఇది మొదలు పంచదార వాడకందార్లకు 1 పౌను పంచదార 52 నయాపైసలకు మించకుండను, లేక 3-1/8 పౌనులు గల వీసె పంచదార రు. 1-63 నయాపైసలకు లభించగలదు.

భారత ప్రభుత్వము

వ్యవసాయ యంత్ర పరికరముల నడిపించుటకు, నామటకు క్రమస్థితిలో నుంచుటకు శిక్షణ యిచ్చు కోర్సులలో ప్రవేశము

అగ్రికల్చరల్ మెషీనరీయుటిలైజేషన్ ట్రెయినింగు సెంటర్, బుద్నీ సెంట్రల్ స్టేషన్, సెంట్రల్ రైల్వేస్, (మధ్యప్రదేశ్) సంగు యిచ్చే శిక్షణలో చేరగోరువారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఫారం మెకానిక్స్ శిక్షణ కాలము. 8 నెలలు. ప్రారంభపు తేదీ: 1-7-1959

వ్యవసాయ యంత్రపరికరములను ట్రాక్టర్లను వాడుచూ, సాంకేతిక విద్యలో అనగా, మెకానికల్, ఆటోమొబైల్, లేక అగ్రికల్చరల్ ఇంజనీరింగులో డిప్లామాలు, డిగ్రీలు కలిగియుంటూ. సరికొత్త పద్ధతులలో, అవసరమైన మరామత్తులు, ట్రాక్టర్లకు వ్యవసాయ పరికరములకు చేసికొనగోరువారికి ఈ కోర్సు మరికొంత ఉపయోగమైనది. ట్రాక్టరు ఆపరేటర్లు, స్టేట్ ట్రాక్టరు ఆర్గనైజేషన్‌లను మరియు కమ్యునియల్ ఫార్మింగ్ సంస్థలలోని మెకానిక్కులకు స్వంతంగా పడుపుకొ సేవారికి ప్రత్యేకత చూపబడును. ప్రవేశముగోరు అభ్యర్థులు తమ అభిప్రాయములు స్పష్టముగా ఇంగ్లీషులో తెలుపగలిగి యుండవలెను. పై అర్హతలు లేనివారు దరఖాస్తుచేయ నవసరంలేదు.

వయస్సు: 18-40 సంవత్సరాల మధ్య యుండవలెను.

ఈ క్రింది వివరములతో దరఖాస్తులు ఇంగ్లీషులో పంపవలెను.

(1) పూర్తి పేరు, (2) తండ్రి పేరు, (3) పుట్టిన తేది, (4) నికరమైన అడ్రసు, (5) దగ్గరి రైల్వేస్టేషన్, (6) విద్యార్హతలు, (7) సాంకేతిక యోగ్యతలు, అనుభవము (నిదర్శనములతో) (8) ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రపరికరములు, స్వంత భూమియున్నచో, రిజిస్ట్రేషన్, వరుస నెంబరు, ఓనర్ షిప్ నిదర్శనములు, వివరములు దాఖలు చేయవలెను. (9) ప్రస్తుతపు అడ్రసు.

పై కోర్సుకు ఎన్నుకొనబడిన అభ్యర్థులకు నెల 1 కి రు. 50/-వంతున స్టయిఫెండు, శిక్షణ కాలములో ఉచిత నివాస వసతి యివ్వబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు రు. 50/-ల డిపాజిట్టు చేయవలెను. ఇది తిరుగు యివ్వబడును. ప్రభుత్వ ఉద్యోగములో లేకుండా శిక్షణలో చేరుటకు అవ్యవహారికి, ఇంటివద్దనుండి రాకపోకలకు కన్‌సెషన్ రైలుటిక్కెట్లు యివ్వబడును

ట్రెయినింగు పూర్తిఅయిన తరువాత యీ సెంటరుచే ఉద్యోగాలు చూపబడవు. ఎన్నుకొనబడిన అభ్యర్థులు తప్పక 1-7-59 తేదీన వచ్చి చేరవలెను. అట్లు రానంతట వారి సీటు రద్దుచేయబడును. ఈ విషయములో యెట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయబడవు.

కోర్సులో ప్రవేశించుటకు దరఖాస్తులు 1959 మే నెల 20 వ తేదీనాటికి ఆఫీసరు ఇన్‌చార్జికి చేరవలెను. ముగింపు తేదీకి తరువాత వచ్చిన దరఖాస్తులు ఆలోచనకు తీసికొనబడవు. DA-565 (7)

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

రైల్వే డిపార్టుమెంటువారిచే నడుపబడుచున్న శాకాహార భోజన - ఫలహారశాలలకు యీ క్రింద అయిటములను సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు యిందువెంట కోరబడుచున్నవి.

వరుస నెం.	వస్తువు పేరు	శాకాహార భోజనశాల పేరు	ఒక సంవత్సరం కంట్రాక్టు ప్రారంభమగు తేదీ
1.	పాలు వెన్న కాచిన నెయ్యి	వాల్తేరు	1-8-59
2.	,,	లోండా	1-8-59
3.	,,	గూడూరు	1-8-59
4.	పాలు	ఈరోడ్	21-8-59
5.	,,	మిరాజ్	21-8-59
6.	వెన్న కాచిన నెయ్యి	గుంతకల్	11-8-59
7.	,,	ధర్మవరం	11-8-59
8.	వంటనెయ్యి ('జగ్' మార్కు అయిన శాలపు మంచిది)	అన్ని డైనింగ్ కార్లకు భోజన శాలలకు (మద్రాసు, రాయపురం నుండి 6 నెలలు సందలి, రెగ్రెషెమెంటు రూమ్సు గొడవున వర్తడిలివరీ యివ్వవలెను.)	1-8-59

షరా:-వంటనెయ్యి సప్లయికి పంపే టెండర్లు విషయములో, బయానాసొమ్ము 500/-పాలు, వెన్న కాచిన నెయ్యి సప్లయికి బయానాసొమ్ము 150/-

2. టెండర్లు నిర్ణయించిన ఫారములో దాఖలు చేయవలెను. సదరు టెండరు ఫారము 1 కి రు. 5/- వంతున (అయిదు రూపాయలు మాత్రం) స్వయముగా లేక మనియార్డరు ద్వారా మాత్రమే చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌన్, మద్రాసు-3. వారికి, సొమ్ము చెల్లించుటకుగల కారణములు స్పష్టపరుస్తూ, చెల్లించి పొందిన చలానా దాఖలుచేసి యీ క్రింది చంతకందారు ఆఫీసునుండి, సదరు ఫారములు పొందవచ్చును. టెండర్లు ఒక్కొక్క స్టేషనుకు ఒక్కొక్క అయిటమునకు వేరువేరుగా దాఖలు చేయవలెను. పాలు, వెన్న కాచిన నెయ్యి, రెండు అయిటములు కోరినచోట రెంటికి కలిసిగాని, లేక వేరు వేరుగాగాని టెండర్లుదాఖలు చేయవచ్చును.

3. టెండరు ఫారములు మార్చుటకు వీలుగాదు. ఈ ఫారములు 20-5-59 తేదీన మధ్యాహ్నం 3 గం॥ల తరువాతనుండి విక్రయింపబడవు.

4. పాలు, వెన్న కాచిన నెయ్యి టెండరునకు చెల్లించవలసియున్న రు. 150 ఎర్నెస్టు సొమ్మున్నూ, వంటనెయ్యికి చెల్లించవలసిన రు. 500/- ఎర్నెస్టుసొమ్మున్నూ చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి రొఖముగా లేక మనియార్డర్లు మూలంగా 27-5-59 తేది మ॥ 3 గం॥లకు మించిక చెల్లించవలెను.

5. టెండర్లు 5-6-59 తేది మ॥ 3 గం॥ల లోగా దాఖలు చేయవలెను. సదరు టెండర్ల జంట ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ఒరిజినల్ లోను, బ్యాంకు రిఫరెన్సుగాని లేక స్టాక్సు సప్లయిచేయుటకు తగిన శక్తిగలదనుటకు యితర నిదర్శనములుగాని పంపవలెను.

6. తక్కువ టెండరు అంగీకరించుటకుగాని, లేక యే యితర టెండరును అంగీకరించు బాధ్యతగాని అడ్మినిస్ట్రేషన్‌వారు వహించరు మరియు యే టెండరు నైనా నిరాకరించుటకుగల కారణములు లేక యే ఒక టెండరుకైన అంగీకరించుటకు గల కారణము కూడా తెలుపరు. మరియు టెండర్లు భాగములుగా అంగీకరించుటకున్నా, ఒకే అయిటమును ఒకరికంటే యెక్కువమంది కంట్రాక్టర్లకు యిచ్చుటకు అధికారమున్నూ రిజర్వు చేసికొనియున్నారు.

షరా:-వాలకు, వెన్న కాచిన నెయ్యికై వెలిపిన ఆయాశాకాహారఫలహార శాలలవద్ద సొమ్ము ప్రతిగిరము చెల్లించబడు యేర్పాటు చేయబడును. కాని యీ పద్ధతి మార్పు చేయబడవచ్చును.

మద్రాసు-3, 24-4-59. } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

నల్గొండ జిల్లాలో వ్యవసాయాభివృద్ధి కృషి

వర్తమాన సంవత్సరానికి 8 లక్షల 20 వేలు మంజూరు

హైదరాబాదు, మే 8: నల్గొండ జిల్లాలో వివిధ వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను అమలుజరిగేందుకుగాను 8 లక్షల 20 వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని 1959-60 లో ఖర్చు పెడతారు.

ఈ జిల్లాలో అమలుజరిగే వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలలో ఈక్రింది అంశాలు వున్నాయి.

(1) లిఫ్టు ఇరిగేషన్ పథకం (2) ఆయిల్ ఇంజనుల ఏర్పాటు (3) కొత్తి బావుల త్రవ్వకం (4) పాతిబావుల మరమ్మత్తు (5) బావులు దింపటం (6) ఆకుపచ్చ (7) విత్తనాగిడ్డంగుల (8) తోటలపనులలో రైతులకు శిక్షణ (9) ఆయిల్ ఇంజనులు నడపటం, మళ్ళుకట్టటంలో రైతులకు తరిఫీదు.

మైనరు ఇరిగేషన్ పథకాలక్రింద 60 ఆయిల్ ఇంజనులను స్థాపించటం 21 బావులను త్రవ్వటం మొదలైన పనులు జరుగుతాయి. ఇందులో ఆయిల్ ఇంజనుల స్థాపనకు 1 లక్ష 20 వేలు బావుల త్రవ్వకానికి 15 వేలు అప్పులక్రింద ఇస్తారు.

జిల్లాలో పంటలను అభివృద్ధి పరచేందుకు, మేలురకం విత్తనాలు రైతులకు సరఫరాచేసేందుకు, ఆదర్శపు ఆకుమళ్ళను ప్రభుత్వంవారు పోస్తారు. అంతేగాక ప్రతి అభివృద్ధి కేంద్రంలోనూ ఒక్కొక్క విత్తనపు గిడ్డంగిని నిర్మిస్తారు.

తొమ్మిదిన్నర ఆకుమళ్ళను, తొమ్మిది విత్తనాల గిడ్డంగులను 1959 సంవత్సరంలో రూ. 8 లక్షల 20 వేల ఖర్చుతో నిర్మిస్తారు.

జానారు, ప్రత్తి, వేరుశెనగపంటల విషయంలో ఏ రకంగా వ్యవసాయం చేస్తే పంటలు ఎక్కువ పండుతాయో, ఏ రకంగా ఎరువుపడితే ఫలసాయం ఎక్కువ అవుతుందో పరిశోధన చేసేందుకు వృక్ష విభాగము క్రింద దిందిగ్రామంలో ఒక లేబొరటరీని గిడ్డంగితో సహా నిర్మిస్తారు. ఖరీఫ్ పంటల కాలంలో అధికోత్పత్తి సాధించే నిమిత్తం వుద్యమాన్ని

మిక్కిలి తెలివిగల బిడ్డ
కావలెను
తెలుగు ఆర్టువములో తీసే ఒక చిత్రములో మొదటినుంచి చివరివరకు నటించుటకు 5-7 సంవత్సరాలయినవే అమ్మాయి కావలెను ప్రతిభగలబిడ్డలతల్లిదండ్రులు బిడ్డల ఫోటోలు ఇతర వివరములు పంపగోరుచున్నాము
శ్రీ సారథి స్టూడియోస్
ప్రైవేట్ లిమిటెడ్.
17, బర్కిట్ రోడ్ మద్రాసు-17.

టెండరు నోటీసు
గుంటూరు జిల్లాబోర్డు ఉపయోగమునకు 1959-60కి అవసరమైన ప్రింటింగు టెండరింగు పనులకున్నూ, స్టేషనరీసామగ్రి సప్లయి చేయులకున్ను 18-5-59 తేదీ సా॥ 2 గం॥ లవరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి మరితులతో నున్న స్టేషనరీసామగ్రి టెండరు ఫారము సెట్టు 1 కి॥ రు. 2/-న్నూ, మరితులతో నున్న ప్రింటింగు, టెండరు పని టెండరు ఫారము సెట్టుకు రు. 0-50 న॥ పై॥ లున్నూ చెల్లించి పొందవచ్చును.
ఆర్ సి మాణిక్యం,
స్పెషల్ ఆఫీసరు పర్సనల్ అసిస్టెంటు.
గుంటూరు జిల్లాబోర్డు ఆఫీసు.
గుంటూరు, 29 4-59.

టెండరు నోటీసు
"అనంతపురంజిల్లా గుంటకల్‌లో ప్రతి మండలంలో 5 జంటగృహాల చొప్పున 10 మండలాలలో 100 గృహాలను నిర్మించే పనికొరకు ప్రత్యేక సీలు వేసిన టెండర్లను అనంతపురం సర్కిలు పబ్లిక్ హెల్త్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయంలో మే నెలనుంచి దరఖాస్తుతో ప్రతిమండలానికి అమ్మకం పన్ను కలుపుకొని రు 5-10 న. పై॥ చొప్పున చెల్లించి (సొమ్ము వాపసు చేయబడదు) 20-5-59 వ తేదీనుంచి 26-5-59 వ తేదీవరకు కార్యాలయాలు పనిచేసే వేళల్లో పొందవచ్చును.
2. ప్రతి మండలానికి ఎర్నెస్ట్ ధనం రు. 695.
3. కంట్రాక్టు స్వభావం-కె-2.
అన్ని మండలాలను కానీ, ఒక మండలం లేక అంతకంటె ఎక్కువ మండలాలను కాని ఎవరైన ఒక కంట్రాక్టరుకు కేటాయించే హక్కు సూపరింటెండింగ్ ఇంజనీరుకు కలదు.
(సం) సయ్యద్ హసన్ అలీ,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
అనంతపురం సర్కిల్, అనంతపురం.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు
రాయచూరునందలి శాఖాహార మాంసాహార పలహారి భోజనశాలలను శుభ్రము చేయుటకు కంట్రాక్టు
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3, వారిచే రాయచూరునందలి శాకాహార, మాంసాహార పలహారభోజనశాలలను శుభ్రము చేయుపని కంట్రాక్టుకు తీసికొనగోరువారినుండి సీలు వేసిన టెండర్లు 19-5-59 తేదీన సాయంత్రం 3 గంటలవరకు దాఖలు చేసికొనబడును. టెండరు ఫారములు 1-6-59 తేదీ నుండి 3 యేండ్లు.
నిర్ణయించిన ఫారములోనే టెండర్లు దాఖలు చేసికొనవలెను. సదరు ఫారములు యీ క్రింది సంతకదారునుండి పొందవచ్చును ఒక్కొక్క టెండరు ఫారము ఖరీదు రు 5/- (అయిదురూపాయిలు మాత్రం). ఈ ముద్రితమును ఈ రైల్వే చీఫ్ క్యాషియర్, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి స్వయముగానైనా, మరియొకరిద్వారానైనా పంపి సొమ్ము వాపసు చెల్లించుటకు గల కారణం తెలుపుచూ చెల్లించవలెను. టెండరు ఫారములు యితరులకు మార్చకూడదు దీని ఖరీదు తిరుగు జమరాదు టెండరు పంపువారు ధీరువేసి. కవరుమీద "రాయచూరు రైల్వే స్టేషన్ వద్ద గల శాకాహార, మాంసాహార పలహార భోజనశాలల పరిశుభ్రము చేయుటకు కంట్రాక్టు" అని వ్రాసి 19-5-59 తేదీన సా॥ 3 గం॥ల లోగా చేరునట్లు పంపవలెను. టెండరులో తెలుపే రేట్లు స్థిరంగా వుండవలెను. 12-5-59 తేదీ తిరుగువాత టెండరు ఫారములు ఇవ్వబడవు. 20-5-59 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు తెరవబడును.
రు. 100 (రూపాయలు నూరు మాత్రం) బయానా క్రింద చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి 15-5-59 తేదీన మధ్యాహ్నం 3 గంటలలోగా చెల్లించి పొందిన రశీదును టెండరులో జతపర్చి పంపవలెను. బయానా సొమ్ము మరొక విధముగా చెల్లించినయెడల అంగీకరింపబడదు
తక్కువ టెండరును అంగీకరించుటకు రైల్వే పరిపాలనవారు కట్టుబడరు. యే కారణముగాని తెలుపక కే యే టెండరునైనను నిరాకరించు అధికారము వారికి కలదు. కొట్టివేసిన యితర విధానములు యీ క్రింది సంతకదారునుండి పొందవచ్చును.
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
81-4-59 మద్రాసు-3.

Printed and Published by Nagabhatla Rao Estate (Private) Ltd. by Radhakrishna at the Andhra Patrika Press 7 Bharathi Street
Editor S Sambhu Prasad.

చెయ్యార్ జట్టుకీ మద్రాసులో "అమెరికన్ యాంకీస్" జట్టుకీ జరిగిన సాఫ్టుబాల్ పోటీలో చెయ్యార్ జట్టు గెలిచింది. అమెరికన్ జట్టులో యు. ఎస్. ఐ. ఎస్. అసిస్టెంట్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్ జాన్ డి. క్లాటన్ (కుడి చివరను కూర్చున్న వ్యక్తి) అసిస్టెంటు కల్చరల్ ఆఫీసర్ గరూఫీ (ఎడమనుంచి కూర్చున్న 4 వ వ్యక్తి) ప్రభృతులు కలరు.

క్రీడారంగం

మహారాష్ట్ర జట్టుపై సికింద్రాబాద్ రోవర్స్ గెల్పు

ఇన్విటేషన్ హాకీ సెమిఫైనల్స్‌లో ప్రవేశం

మద్రాస్, మే 4: నిన్న సాయంత్రం యం. సి. సి. గ్రౌండులో జరిగిన మద్రాస్ హాకీ అసోసియేషన్ ఇన్‌విటేషన్ టూర్నమెంటులో సికింద్రాబాద్ రోవర్సు, మహారాష్ట్రులను ఒకేఒక గోలుతో ఓడించి సెమిఫైనల్‌లో ప్రవేశించారు.

మహారాష్ట్రులు సామాన్యులు కారు. క్రిందటి ఆటల్లో కప్పు సాధించిన మేటి ఆటగాళ్లు. అలాంటి ప్రదర్శనులైన మహారాష్ట్రులపై సికింద్రాబాద్ వారు విజయం సాధించటం నిజంగా అద్భుత విషయం. ఈ విజయం అందరినీ విభ్రాంతులను చేసింది. ఈ గెలుపు గోలును ప్రథమార్థంలో ఆఖరున, సికింద్రాబాద్ ఇన్‌సైడ్ లెఫ్ట్ ఉమాపతి సాధించాడు.

ఇంతకుముందు నడిచిన ఆటలో ఆలిండియా స్కూల్సు XI చక్కగా ఆడి మద్రాసు యునైటెడ్ క్లబ్బు జట్టును 2-0 గోలుతో ఓడించింది. వీరిఆట ఒకవారి డ్రా అయింది.

మంచి మంచి ఆటగాళ్ళింతావున్న మహారష్ట్ర జట్టు రంగంలోకి దిగీ దిగగానే ఇట్లా పరాభూతం కావటం వారు చేతులారా చేసుకున్నదనని చెప్పవలసి ఉంటుంది. ఆట తిప్పుదారిన పడటం ఆరంభించినప్పుడు తీ పీగాను ప్రశాంతి చిత్తంతోను వీరు ఆడవలసింది కాని వీరట్లా ఆడలేక పోయారు. సికింద్రాబాద్ వారు గోలుకొట్టేముందు దాకా, వీరు ఎంతో శ్రమించి ఆడారు. మహారాష్ట్రుల విజృంభణను చూచి, ఆదివారపు జనసమూహం, సికింద్రాబాదు రోవర్సును వీరు సునాయాసంగా ఓడించివేస్తారని అనుకున్నారు.

ఈ తరుణంలో ఆటనవకళకు విరుద్ధంగా యీ గోలు కొస్తా జరిగిపోయింది. ఈ గోలుకు వేడిపుట్టి, యింకా బాగా ధాటిగా ఆడటానికి జనులు, వీరు చిందరవందరైపోయారు. మహారాష్ట్రుల స్కిప్పరు, ఫుల్ బ్యాకు అయిన కదం, ద్వితీయార్థంలో ఘాటుడుగా ముందుకు రావటం ఆశ్చర్యం కలిగించింది. ఈ ఆటమ్యాచులో వీరికి అనుకూలం యిచ్చిన పెనాల్టీ బుల్లీని యితనే తీసుకోవటం యింకా ఆశ్చర్యానికి కారణం అయింది. మామూలుగా ఫార్వర్డు ఆటగాడు యీ బంతిని తీసుకోవటం రివాజు. అంతా అల్లాగే అనుకుంటారుగదా. కదం, యీబంతిని తీసుకొని గోలు కొట్టలేక పోవటంలో వీరికి చిక్కిన మంచి అవకాశం కొస్తా జారిపోయింది.

ఇక సికింద్రాబాదువారు మొదటినుంచీ చివరదాకా తీ పీగా ఆడారు. మొదట్లో అంత నిలకడగా ఆడలేక పోయినప్పటికీ తిరువాత నిలద్రొక్కుకొని చక్కగా ఆడారు. వీరు బాగా కలిసికట్టుగా నిగ్రహంతో ఆడటంవల్లనే వీరికీ విజయం లభించింది. చివరకు వేగు ఫీల్డునుంచి వెళ్లిపోటప్పుడు వీరిని మెచ్చుకోకుండా ఎవరూ ఉండలేక పోయారు.

విలక్షణ ప్రతిభ

మహారాష్ట్రలెఫ్టింగర్ చవన్, రైట్ వింగర్ శివాజీ గయకవ్వాడ్‌లో గోలుకు గురిచూచి కొట్టినబంతికి, గోలకీపర్ బోల్ పకీర్ విన్పస్ సమయస్ఫూర్తితో అద్భుతంగా అడ్డుపడి తన జట్టును రక్షించాడు.

సికింద్రాబాద్ ఆటగాళ్ళు యిప్పుడిప్పుడే నిద్రొక్కుకొని పైపైకి వస్తున్న మహారాష్ట్రి వాళ్ళగుల్లను ఎటూ జెడకుండా చేసివేశారు.

సికింద్రాబాద్ హాఫ్‌బ్యాకులు ఎదిరిపక్షం ఆటను చెడగొట్టటంలో అందిచేసిన చేతులు. లెఫ్టుహాఫ్ మహమూద్ (సీనియర్), మంచి పకడ్బందీగా ఆడి, మహారాష్ట్రుల ఎత్తులకు పైఎత్తులు అనుసరించారు. సెంటర్ ఫార్వర్డు అబ్రహాం ఒక రన్నింగ్ పాటు కొట్టగా అది పంచబంగాళీకి పోయింది. అయితే యీ దెబ్బే, వారికళ్ళు తెరిపించి, ఆ మగు నిముషంలో గోలు చేయటానికి దోహదం కల్పించింది.

జట్టు: సికింద్రాబాద్ రోవర్సు - విల్సన్; పీ. మాధవరావు; ఇసాక్, యాంటెక్, మహమూద్ (సీనియర్); కరామత్ అలీ, మహమూద్ (జూనియర్) అబ్రహాం, ఉమాపతి, పుష్పరత్నం.

మహారాష్ట్ర: దాస్; కదం, అలెగ్జాండర్; దశెరధీ, సావంత్, మూర్తి; శివాజీ, గయకవ్వాడ్, మోతీ, శంకర్ గయకవ్వాడ్, ఇంగిల్, చవన్.

అంపైర్లు: అన్వర్, అజీజ్.

జపాన్ జట్టుపై భారతీయుల గెలుపు

టోక్యో, మే 3: జేవిస్ కప్ ప్రాధాన్యమండలలాన్ టెన్నిస్ పోటీలో భారతీయ ఆటగాళ్ళు రామనాథన్ కృష్ణన్ నరేశ్ కుమార్‌లు, జపాన్ ఆటగాళ్ళు యోషి హినాషిబాటా, అట్సుషీ మియాగేలను 6-3, 6-4, 6-4 స్కోరులో ఓడించి ముందుకు పోయారు.

మొదటిరోజున నడిచిన సింగిల్సు ఆటలో ఉభయులూ చెరి ఒక విజయాన్ని సాధించి ఉన్నారు.

బొంబాయి గోల్డుకప్ హాకీ ఫైనల్సు ఆట డ్రా

బొంబాయి, మే 3: బొంబాయి గోల్డుకప్ హాకీ ఫైనల్సులో పంజాబ్ పోలీసులు కేంద్ర రైల్వే స్పోర్ట్సుక్లబ్ జట్టు ఆట నేడు డ్రా అయింది. ఎవరు ఒక్కగోలు గూడా కొటలేదు. వీరుభయులు మళ్లీ మంగళవారంనాడు ఆడతారు.

ఈ కప్పుకోసం ఉభయజట్లు వరుసగా మూడేళ్ళనుంచి పోటీ పడుతున్నారు. చెరి ఒకసారి కప్పును గెల్చుకొని ఉన్నందువల్ల యిప్పుడు జరుగుతున్న యీ "రబ్బరు" పోటీకి, పెద్ద జనసమూహం వచ్చారు.

మూడవ స్థానాన్ని నిర్ణయించటం కోసం ఓడిపోయిన సెమీఫైనల్సు జట్ల మధ్య యింతకుముందు జరిగిన ఆటలో మద్రాస్ XI 2-0 గోలులతో తాతా స్పోర్ట్సుక్లబ్ జట్టును ఓడించింది.

ప్రపంచ హెవీవెయిట్ బాక్సింగ్ టైటిల్

ఇండియా నాపోలిస్, మే 3: అమెరికా వస్తాగు ప్లాయిడ్ పాటర్‌సన్, బ్రిటన్ వస్తాదు బ్రియాన్ లండన్‌ను, 11 వ వరుసలో చిత్తుచేసి, ప్రపంచ హెవీవెయిట్ బాక్సింగ్ టైటిల్ ను దక్కించుకున్నాడు.

న్యూఢిల్లీ, మే 3: టిబెట్ స్వాతంత్ర్య యోధులకు తగు సూచనలు ఆశ్రయాలు యివ్వటానికివీలుగా దలైలామాకు సమస్త సరుపాయాలు, స్వేచ్ఛ ఇవ్వాలని ఢిల్లీ ప్రజల జనసమూహం తీర్మానించింది.

ఆకాశవాణి

బుధవారం, మే 6

హైదరాబాద్-ఎ
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె॥ వా॥ 7-15 కె. వరలక్ష్మి, 7-45 సంగీత శిక్షణ 8ఆం॥ వా॥ 8-15 హిం॥ వా॥ 8-30 హిందూస్థానీ సంగీతపాఠం.

మ॥ 12-30 మహిళా సమాజం 1 కార్యక్రమ కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1-30 కె. వరలక్ష్మి 1-50 తె॥ వా॥ 2 కన్నడాలాల్: ఘజల్ 2-10 ఉ॥ వా॥ 2-20 బి॥ వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 వాటిక: (ఉర్దూ) 6-40 పండిట్ మోతీలాల్ నెహ్రూ ప్రసంగము (ఉర్దూ) 7 తెలుగు 7-10 'అదాబ్ ప్రదేశ్' 7-30 (మద్రాస్ నుండి రిలే) 7 40 బిరాముసంగీతం 7-45 సూర్ సంగీత్ 8 ఆనందభైరవి 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-50 కన్నడాలాల్: భజన్ 9 ఆం॥ వా॥ 9-15 ఉ॥ వా॥ 9-30 బెంగాలీబాయ్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి
(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 (ఎ) వలె
(30.86 మీటర్లు)

మ॥ 12-30 (ఎ) వలె 2-10 వాద్య సంగీతము
(60.14 మీటర్లు)

సా॥ 6 (ఎ) వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె॥ వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (ఎ) వలె 9-15 (విజయవాడ నుండి రిలే) 9-30 (ఎ) వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-40 భక్తిరంజని 7 తె॥ వా॥ 7-15 (హైదరాబాదునుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8.15 హిందీ వా॥

మ॥ 12-30 మహిళాసమాజం (హైదరాబాదునుండి రిలే) 1-00 కార్మికుల కార్యక్రమం 1-30 లలితసంగీత 1-50 తె॥ వా॥

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా॥ 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె॥ వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు నుండి రిలే 7-40 లలితసంగీతం 8 (హైదరాబాదునుండి రిలే) 8-30 ఢిల్లీ నుండి రిలే 8-50 విరామ సంగీతం 9 ఆంగ్ల వా॥ 9-15 లలిత సంగీతం 9-30 నందనార్: (కథాకాలక్షేపం) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుదిప్పాడలో గళో 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తి. వా. 7-30 ఎ. ఆర్. కన్నన్ 8 మధురగీతం.

మ॥ 1 పెణ్ణులగం (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తి. వా.

సా॥ 5-30 కె. కాంత: వీణ 6.05 ప్రాంతీయ శెయిదిగళ్ 6-15 మోతీలాల్ నెహ్రూ (తమిళ ప్రసంగం) (తిరుచ్చినుండి రిలే) 6-25 గ్రామనిగప్పిగళ్ (తిరుచ్చినుండి రిలే) 7-15 తి. వా. 7-30 తిరుచ్చి వలె 7-45 శెయిది విళిక్కం 8 జ్ఞానం సంతానం 8-30 ఢిల్లీ నుండి రిలే 8-50 వాద్య సంగీతం 9 తుదిప్పాడల్ గళ్: 9-30 ఇశై కోలం-ఆర్కెస్ట్రా సంగీతం 9 45 నాదస్వరం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3 41.32 మీ)

ఉ॥ 6-55 ఎవలె 7 తె. వా. 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎవలె 8 ఆం. వా.
(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 1 కదంబం 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 లలిత సంగీతం.
(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు; వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6 ఆం. వా. 6-05 ఎవలె 6-15 కదంబం 7 తె. వా. 7-15 బృందగానం 7 30 కౌతీయ గుణం మతిను డాక్టర్ ఎస్. వంకటరమణయ్య ప్రసంగం. 7-40 అపూర్వ కీర్తనలు ఆనంద భైరవి గానకిము: (హైదరాబాద్ నుండి రిలే) 8-30 మధురై టి. వెంకటేశన్ 9 ఆం. వా. 9-15 మద్రాసులో ఈవారం 9 25 వాద్య సంగీతం 9- 0 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ వ్యాయామ కళాశాలకు సహాయం

కేంద్ర ఉపమంత్రి శ్రీ మూర్తి హామీ

విజయవాడ, మే 1: రాష్ట్రంలో కల్లా ఏకైకసంస్థ అయిన ఆంధ్ర వ్యాయామ విద్యాశిక్షణ కళాశాల అవసరాల సంగతీనీ, భవిష్యదభివృద్ధికి కావలసిన సహాయంగురించీ భారత ప్రభుత్వ ప్రణాళికలశాఖ పరిశీలిస్తుందని కేంద్ర ప్రభుత్వ సమాజ వికాసశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నిన్న హామీ ఇచ్చారు.

విజయవాడలోని ఆంధ్ర వ్యాయామ విద్యాశిక్షణ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సభలో కేంద్ర ఉపమంత్రి పైన వివరించినటు నిన్న అన్నారు. కళాశాల కృషిని కేంద్ర ఉపమంత్రి శ్రీ మూర్తి ప్రశంసించి భాగ్యవంతమైన కోస్తా జిల్లాలలో ఇటువంటి శిక్షణా కేంద్రాలలో రాష్ట్రంలో కల్లా ఒక్క ఒక సంస్థ అయిన ఈ శిక్షణా కళాశాలకు ప్రభుత్వంనుంచీ, ప్రజలనుంచీ తగు ప్రోత్సాహం రానంగుకు ఆశ్చర్యం ప్రకటించారు. ప్రభుత్వ ఆదరణ, ప్రజల సహకారమూ లభించక ఇటువంటి సంస్థను మూసివేయవలసిన పరిస్థితి రాకుండా చూడడం అవసరమన్నారు.

కేంద్ర ఉపమంత్రిని సభికులకు కళాశాల పాలకవర్గం అధ్యక్షులు శ్రీ ఎమ్ సీతారామదాసు పరిచయంచేసి కళాశాల అభివృద్ధికి పాలకవర్గం చేసిన కృషిని వివరించారు.

కళాశాల పాలకవర్గం కార్యదర్శి శ్రీ ఎమ్. శర్మ కేంద్ర ఉపమంత్రికి ఒక విజ్ఞప్తిని సమర్పించారు. భవనాల నిర్మాణానికీ, సాలుసరి నిర్వహణకూ కేంద్ర ప్రభుత్వం చేత గాన సహాయం చేయించవలసినదిగా కోరారు.

కళాశాల కార్యకలాపాల నివేదికను ప్రధానాధ్యాపకుడు శ్రీ కె. సుబ్బారావు చదివారు. శాశ్వత భవనాలను ఏర్పాటుచేసి, శాశ్వత గుర్తింపును మంజూరు చేయవలసిన అవసరాన్ని వివరించారు.

కృష్ణప్పన్ అభిలాష

న్యూఢిల్లీ, మే 3: భారతదేశం నుంచి ఇంకా ఇతోధికంగా అతిథులు రష్యాకు వస్తూవుంటే తాను చాలా సంతోషిస్తానని ప్రధాన మంత్రి శ్రీ కృష్ణప్పన్ అన్నారు.

శ్రీ కృష్ణప్పన్ కాశ్మీర్ యువరాజు కరణ్‌సింగ్‌కు ఆయన భార్యకు విందు చేశారు.

ఈ విందుకు భారత రాయబారి శ్రీ మీనన్, ఆయన భార్య గూడా హాజరైనారు.

మార్కెట్ ధరలు

ఇంజినీర్ల ఉద్యోగ విరమణ

వచ్చే మూడేళ్లలో నెలకు 17 గురు చొప్పు

న్యూఢిల్లీ, మే 1: వచ్చే మూడేళ్లలోనూ ప్రభుత్వ సర్వీసులోంచి 614 గురు యింజినీర్లు ఉద్యోగంనుండి విరమించుకొంటారు.

సంవత్సరం వారి వివరాలివి: 1959 లో 194; 1960 లో 171; 1961 లో 246.

ఉద్యోగ విరమణ వయస్సు 55 యేళ్లు. అయితే, శాస్త్ర, సాంకేతిక సిబ్బంది సర్వీసును ఉద్యోగ విరమణ కాలానంతరం కూడా ఉపయోగించుకుంటున్నారు. తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవడంగానీ, ఉద్యోగ కాలపరిమితిని పొడిగించడం గాని మొదట్లో రెండు సంవత్సరాలకు జరుగుతుంది. ప్రజోపయోగం దృష్ట్యా, యింకా అవసరమని తోస్తే మరో యేడాదిపాటు పొడిగిస్తారు.

నిగుడు రెండో అర్ధ సంవత్సరంలో, 107 గురు రిటైరయిన యింజినీర్లు యింకా సర్వీసులో వున్నారు వీరిలో 61 మంది 12 నుంచి 24 నెలలవరకూను 27 గురు రెండు నుంచి మూడు సంవత్సరాలవరకూను, మిగిలినవారు మూడు సంవత్సరాలకు పైబడిన కాలంనుంచీ ఉద్యోగంలో వున్నారు.

పలకల ఎగుమతి వాణిజ్యం

పార్థాపురం సంస్థ విజ్ఞప్తి

మార్కాపురం, ఏప్రిల్ 27. పలకలు విరివిగా ఎగుమతి అయ్యే మార్కాపురం రైలు స్టేషనులో 3 వ రైలు మార్గం వేయించవలసినదిగానూ, విజయవాడ-దోనకొండ రైళ్ళను గిద్దలూరు దాకా పొడిగించవలసినదిగానూ రైల్వే అధికారులకు నిన్న ఇక్కడ జరిగిన రైలు ప్రయాణీకులూ, వర్తక సంఘం సమావేశంలో విజ్ఞప్తిచేశారు. శ్రీ చేడి సుబ్బన్న అధ్యక్షతన వహించారు. మార్కాపురం రైలుస్టేషనులో త్వరలో గూడ్సు షెడు నిర్మించవలసినదిగా కూడా కోరారు.

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, మే 4:

పసరసు (చిల్లరధర)	రు. 80-0-0
పిట్లా బంగారం తులం	127-2-0
నూపా బంగారం	రు. 125-2-0
వెండి డిమ్మెలు రెడి (100తు)	206-8-0
వెండి చిల్లరధర (తులం)	2-1-6

వేగుశెనగ నూనె
(500 పౌనుల బారువ 1 కి)
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

ఎక్స్‌పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ	రూ. 370

(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకంపన్నుతో సహా)
వేగుశెనగ నూనె
(531 పౌనుల బారువ 1-కి)
(ఎండికొలపు వేగుశెనగపంట)

సుపీరియల్	రు. 187-188
బోల్డు	రు. 182-184

కొబ్బరినూనె
(37½ పౌనుల డబ్బా 1-కి)

క్విలన్ యం. యస్.	రూ 39.50
ఆగస్	రూ 38 25
రాజా	రూ 38.25

(అమ్మకంపన్ను అదనం)
ఆముదం

500 తిరుపత్తూరు	330

చక్కెర
(2 హం)

పారిస్ 'N'	113 00
కలకత్తా	114.56

బొంబాయి మార్కెట్

బొంబాయి, మే 4:

వెండి రెడీ	రు. 203 8 0
బంగారం రెడీ	రు. 125-15 0
పసరసు	రు. 79-0-0

టెలిఫోను: 200 సర్వరాయటెక్ స్టయిల్స్ టెలిగ్రాం: "సర్వరాయ"
కాకినాడ
మరకడుళ్లు. 17, 160.
తయారుచేయుచున్న నూలు: నెం 26, 40, 60 గ్లు.
చేనేత మగ్గములకు సన్నయి నిమిత్తం నెం. 60 రు. నూలును తయారు చేయుచున్న ఆంధ్రప్రదేశ్ లోని ఏకైక సంస్థ:
ఆధునికమైన యంత్రపరికరములతో అమర్చబడి ఈజిప్టు, సుడాన్, తూర్పుఆఫ్రికా, అమెరికాదేశములనుండి దిగుమతి చేయబడిన మేలు రకపు దూదితో న్యాయమైన సన్ననూలు తయారుచేయు సంస్థ.
మేనేజింగు ఏజెంట్లు:
సర్వరాయ ఏజన్సీస్ (ప్రైవేట్) లిమిటెడ్, కాకినాడ.

నేడే చూడండి!

"అధికులని, అధములని సరుని దృష్టిలో లేవాలు, శివునిదృష్టిలో అంతా సమానులే"
—కాశీనాథ్.
ఈ సత్యాన్ని చాటి చెప్పిన అమర గాయకుని గాథ.—
శారదా వారి
జయభేరి
దర్శకత్వం..పి.పుల్లయ్య బి.ఏ
నవయుగ బ్యానర్.

రాలీ టైయిలర్లు
(టిపింగ్ & వాన్ టిపింగ్)
3 నుండి 20 టన్నుల వేలోడ్సువరకు గలవు.
ఉత్తమమైన సామగ్రితో, అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులచే నిర్మింపబడినవి.
దొరకుచోటు:
రాలీస్ ఇండియా లిమిటెడ్
320, లింగిచెట్టివీధి, మద్రాసు-1.

ఆంధ్రప్రదేశంలోని ప్రతి పంచాయతీకి మిక్కిలి అవసరమైన పుస్తకం
పంచాయతీ పరిపాలనము
రచయిత: కె విశ్వనాథం, బి ఎస్. సి.,
మద్రాసు గ్రామపంచాయతీచట్టము (1950)లోని, అందుపై ఆంధ్ర గవర్నమెంటువారు, తరువాత ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు ఇంతవరకు జారీచేసిన రూల్సులోని, గవర్నమెంటు ఉత్తర్వులలోని, సర్క్యులర్లలోని విషయములను సంగ్రహపరచి పంచాయతీలకు ఉన్న అధికారములను, వారియొక్క కర్తవ్యములను, ఆదాయ మూలములను వివరించుచు, పంచాయతీలకు సంబంధించిన వివిధ కార్యములు చేయుటకు అవలంబింపవలసిన విధానమును విశదీకరించుచు, పంచాయతీ అధ్యక్షులకును, తీర్పరులకును ఉపయోగించుతీతిని వ్రాయబడిన పుస్తకము. ఇంతేగాక పంచాయతీలకు ముఖ్యంగా కావలసినచ్చు రూల్సులయొక్క, గవర్నమెంటు ఉత్తర్వులయొక్క, సర్క్యులరులయొక్క నమూనాలు, పట్టీలు, ఫారములు మొదలైనవి పుస్తకమునందు ఇవ్వబడినవి.
పంచాయతీ అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు, సభ్యులకు పంచాయతీ పరిపాలనయందు సంబంధమున్న ప్రతివారికీ, పంచాయతీలయందు, వాని సమస్యలయందు, వాని అభివృద్ధియందు ఆసక్తి గలిగినవారికి ఇదియొక మార్గదర్శకమైన ప్రమాణ గ్రంథం.
కీ॥ శే॥ శ్రీ నరసింహస్వామి సత్యనారాయణగారు, రాష్ట్ర పంచాయతీ యూనియన్ మాజీ అధ్యక్షుడు పుస్తకమునుగురించి ఇలా వ్రాశారు:
"గ్రామ పంచాయతీ పరిపాలనా వ్యవహారములలో ఆరితేరి నిచ్చగించు ప్రతిపంచాయతీదారు యీగ్రంథమును అనుదినము పారాయణ చేసిన ధన్యుడగును."
వెల రూ. 12.75 (వి. పి. పి. ద్వారా రూ. 15/—)
ప్రతులకొరకు యీ అడ్రసుకు వెంటనే వ్రాయండి:
దుర్గా బుక్ డిపో
17, అంగప్ప నాయక్ వీధి, మద్రాసు-1.

SIST'S-SG-71-TEL
కొద్దిగా* టినోపాల్ తెల్ల బట్టలను
అన్నిటికన్నా — అతి తెల్లగా — జేయును

*"టినోపాల్" కె ఆర్. గెయిగి ఎస్.ఎ. వారి, స్విట్జర్లాండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.
విక్రయించువారు సుహృద్ గెయిగి ప్రైవేట్ లిమిటెడ్, వారి వారి, బరోడా హౌస్ డిస్ట్రిబ్యూటర్లు సుహృద్ గెయిగి ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, పి. బి. బాక్సు నం. 965, బొంబాయి-3.